www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 24 ఏప్రిల్ 2024 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

జోరుగా నామినేషన్లు

- కడప పార్లమెంట్‌కు 7, రాజంపేటకు 3
- అసెంబ్లీ స్థానాలకు 54 నామినేషన్లు దాఖలు

నామినేషన్ దాఖలు చేస్తున్న బద్వేల్ వైసిపి అభ్యర్థి దాసరి సుధా

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నామినేషన్లు జోరు ఊపందుకుంది. మంగళవారం కడప, అన్నమయ్య జిల్లాల్లో కడప, రాజంపేట పార్లమెంట్ స్థానాలకు 10, అసెంబ్లీ స్థానాలకు 54 నామినేషన్లు దాఖలు చేశారు. కడప పార్లమెంట్ స్థానానికి ఏడు, అన్నమయ్య జిల్లాలో రాజంపేట పార్లమెంట్ స్థానానికి 3 నామినేషన్లు దాఖలు చేశారు. కడప పార్లమెంట్ స్థానానికి వైసిపి తరుపున వైఎస్.అవినాష్‌రెడ్డి, బిఎస్‌పి తరుపున పందింటి గుర్రప్ప, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ తరుపున రాచినేని వేణుగోపాల్, ఇండిపెండెంట్ అభ్యర్థిగా ముడమల వెంకట సుబ్బారెడ్డి, భరోసా పార్టీ తరుపున చింతల యేసయ్య, ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున ఎ.సురేష్‌కుమార్‌రెడ్డి, జన సహాయశక్తి పార్టీ తరుపున ఎం.హనుమంతరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. రాజంపేట పార్లమెంట్ స్థానానికి ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ తరుపున పెనుమదు ప్రదీప్, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తరుపున మాడా రాజా, కాంగ్రెస్ పార్టీ తరుపున కొండేటి లీలావతి నామినేషన్ దాఖలు చేశారు. కడప జిల్లాలోని అసెంబ్లీ నామినేషన్ల వివరాలను పరిశీలిస్తే కడప అసెంబ్లీకి ఇండిపెండెంట్ అభ్యర్థిగా అచ్చుకట్ల పానేటి సుధాకర్, ఇండిపెండెంట్‌గా పఠాన్ ఖాదర్‌బాషా, మహాజన రాజ్యం పార్టీ తరుపున హేక్ హుమెరా, నేషనల్ మహాసభ పార్టీ అభ్యర్థిగా పట్టుపోగుల పవన్‌కుమార్, ఇండిపెండెంట్‌గా అచ్చుకట్ల జలాలుద్దీన్‌మునీర్, పులివెందుల అసెంబ్లీకి టిడిపి తరుపున మారెడ్డి రవీంద్రనాథరెడ్డి, భారత్ చైతన్య యువజన పార్టీ తరుపున సూరే మధుసూదన, భారత్ చైతన్య యువజన పార్టీ తరుపున సూరే నిర్మల, ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ తరపున కర్ణా రమేష్‌కుమార్, బద్వేల్ అసెంబ్లీకి ఇండిపెండెంట్లుగా తిరువీధి జయరాములు, వంకెల శ్రీని వాసులు, వైసిపి అభ్యర్థిగా తిరువాయిపాటి హరిప్రసాద్, వైసిపి తరు పున డాక్టర్ దాసరి సుధ, కమలాపురం అసెంబ్లీకి టిడిపి తరపున పుత్తా చైతన్యరెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీకి జైభీంరావ్ భారత్ పార్టీ తరుపున తనగాని కరుణాకర్, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరుపున షేక్ మహ్మద్ రఫీ, జమ్మలమడుగు అసెంబ్లీకి ఇండిపెండెంట్‌గా వెంగల జగదీశ్వరరెడ్డి, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ తరుపున బచ్చుపల్లి పుల్లారెడ్డి, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ తరుపున సింగం సుధాకర్‌రెడ్డి, బిఎస్పీ తరుపున గుడిసెపల్లి ఓబయ్య, ఇండిపెం డెంట్లుగా అల్లె ప్రభావతి, చదిపిరాళ్ల వీరరఘునందన్, ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ తరుపున ఉలవల భరత్‌కుమార్‌రెడ్డి నామినేషన్లు దాఖలు చేశా రు. మైదుకూరు అసెం బ్లీకి జైభారత్ నేషనల్ పార్టీ తరుపున లెక్కల శ్రీనివాసులరెడ్డి, ఇండిపెండెంట్‌గా సిద్ధంరెడ్డి శివశంకర్‌రెడ్డి నామినే షన్లు దాఖలు చేశారు.

అన్నమయ్య జిల్లాలో రాయచోటి అసెంబ్లీకి వైసిపి అభ్యర్థి గడి కోట శ్రీకాంత్‌రెడ్డి తరుపున షేక్ ఫయాజ్‌బాషా, జై భరత్ నేషనల్ పార్టీ తరుపున జి.మదుసూదన్, ఇండిపెండెంట్‌గా మన్సూర్ అలీఖా న్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎ.హరికృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. రాజంపేట అసెంబ్లీకి ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ తరుపున కోటపాటి సుబ్బమ్మ, ఇండిపెండెంట్‌గా షేక్ సల్మాన్, వైసిపి తరుపున ఆకేపాటి అమరనాథరెడ్డి, రైల్వేకోడూరులో ఇండిపెండెంట్లుగా కాకి లక్ష్మీనరేష్, చెన్నూరు సుబ్బారావు, దామరాల సిద్ధయ్య, నగరిపాటి మహేశ్వర, దేవరపల్లి మురళీ, తిప్పన దుర్గయ్య, తుమ్మల సురేష్, బిఎస్‌పి తరు పున తాళ్లపాక సుబ్రమణ్యం, రెడ్డిపాక పెంచలయ్య, జనసేన పార్టీ తరుపున అరవ శ్రీధర్, వైసిపి తరుపున కొరముట్ల శ్రీనివాసులు, కాంగ్రెస్ తరుపున గోశాలదేవి, పీలేరులో ఇండిపెండెంట్‌గా ఆసాది వెంకటాద్రి, మదనపల్లి అసెంబ్లీకి ఇండిపెండెంట్లుగా ఎస్,జయసింహా, రాయదుర్గం జనార్ధన్, జై భారత్ నేషనల్ పార్టీ తరపున ఎం.భాస్కర్, తంబళ్లపల్లి అసెంబ్లీకి ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశారు.

బి.టెక్ రవిపై 12 కేసులు

పులివెందుల టిడిపి అభ్యర్థి బి.టెక్ రవిపై 12 రకాల కేసులు నమోదు చేసినట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తనపై 2లో

వైభవంగా కోదండరాముడి రథోత్సవం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు మంగళవారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.15 గంటలకు రథోత్సవం ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగిసింది. శ్రీసీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి గ్రామవీధుల్లో విహరించారు. భజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో 2లో

నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు
- ఆనందంలో విద్యార్థులు 2లో

పశువులకు తప్పని వడదెబ్బ
- జాగ్రత్తలు పాటించాలంటున్న పశు వైద్యులు 7లో

న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ
8లో

బిజెపి దాడిని ప్రతిఘటించాలి
- సిపిఎం వైఎస్ఆర్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ 8లో

తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి

- అర్హులందరికీ 'ఉపాధి' పనులు
- అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విసిలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి రాయచోటి

జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణపై ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులకు చూచించారు. మంగళవారం విజయవాడ సిఎస్ విసి హాలు నుంచి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, ఎంజిఎన్ ఆర్‌ఇజిఎస్, వేసవిలో విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో విసి ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్లోని మినీ విసి హాలు నుంచి విసిలో పాల్గొన్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డ్వామా పీడీ మద్దిలేటి, అర్ డబ్ల్యూఎస్ ఎస్‌ఇ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. విసి అనంతరం కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులతో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో జిల్లాలో నెలకొన్న తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో 5450 హ్యాబిటేషన్స్ ఉన్నాయని ప్రస్తుతం 80 హాబిటేషన్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. నీటి సమస్యపై యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీలు, హ్యాబిటేషన్లు, మున్సిపాలిటీ పరిధిలో తాగు నీటికి ఇబ్బందులు లేకుండా 2లో

వైభవంగా..

(మొదటిపేజీ తరువాయి) ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. కార్యక్రమంలో డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జోరుగా..

(మొదటిపేజీ తరువాయి) నమోదైన కేసు లన్నీ వివిద దశల్లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని పోరుమామిళ్ల, హైదరాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో డాక్యుమెంట్లతో కుట్రకు పాల్పడడం, క్రికెట్ బెట్టింగ్ నిర్వహించినట్లు కేసులు ఉన్నట్లు చూపించారు. చక్రాయపేట పిఎస్ పరిధిలో భూ వివాదంలో తల దూర్చడం, లింగాల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన శిలాఫలకంపై అభ్యంతరాలు చెప్పడం, సింహాద్రిపురంలో చేతులతో కొట్టడం, బెదిరింపులకు పాల్పడడం, పులివెందుల ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌కు అనుమతి లేకుండా వెళ్లడం, డిప్యూటీ ఎస్పీ కార్యాలయం ఎదుట ప్రెస్ మీట్ నిర్వహించడం, పులివెందుల్లో కోవిడ్ నిబంధనలు ఉల్లంఘించడం, జమ్మలమడుగులో కేండిల్‌షో నిర్వహించడం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించడం వంటి కారణాలతో కూడిన కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు. కడప కలెక్టరేట్ ఎదుట ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం, వల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎయిర్ పోర్ట్ అధికారులతో వాగ్వాదం వంటి కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు.

చర ఆస్తుల విలువ రూ.11.97 కోట్లు

పులివెందుల టిడిపి అభ్యర్థి బి.టెక్ రవి చేతిలో రూ.ఐదు లక్షలు, ఆయన సతీమని చేతిలో ఎనిమిది లక్షలు నగదు కలిగి ఉన్నారు. బ్యాంకు డిపాజిట్లు, ఎఫ్‌డిఆర్ డిపాజిట్స్, సేవింగ్స్, జ్యువెలరీ ఆయన చేతిలో రూ.50 గ్రాములు బంగారం, ఆయన సతీమణి 300 గ్రాముల బంగారం మొదలగు ఆస్తుల విలువ రూ. 11,97, 185, ఆయన సతీమణి పేరుతో రూ.30,98, 114 ఉన్నట్లు తెలిపారు. వీటితోపాటు కసనూరు, రావులకొలను గ్రామాల్లో ఆయన పేరిట రూ.40 కోట్లు, ఆయన సతీమణి పేరుతో రూ.82 కోట్లు ఉన్నట్లు చూపించారు. వివిధ బ్యాంకులు, ఇతర సంస్థల్లో రూ.14 లక్షలు, ఆయన సతీమణి రూ.39 లక్షల అప్పు కలిగి ఉన్నట్లు తెలిపారు.

తాగునీటి ఎద్దడిపై..

(మొదటిపేజీ తరువాయి) ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలన్నారు. ఏప్రిల్, మే, జూన్, ఈ మూడు నెలలు క్షేత్రస్థాయిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు యాక్టివ్‌గా ఉండా లన్నారు. జిల్లాలోని తాగునీటి పథకాలను పరిశీలించి వీటి ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేయాలన్నారు. ప్రజలు నీటి సమస్య పరిష్కారానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9032430230కి ఫోన్ చేసి నీటి సమస్య పరిష్కరించుకోవాలన్నారు. వేసవిలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని ఎపిఎస్‌పిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా అధికారులు కృషి చేయాలని పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం నీరు, సేమియానా, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, వంటి అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు.

దుంపలగట్టు అంకాలమ్మ తిరుణాలకు చురుగ్గా ఏర్పాట్లు

ప్రజాశక్తి -ఖాజీపేట

జిల్లాలో ప్రసిద్ధి ఆలయాల్లో ఒకటిగా పేరుగాంచిన దుంపలగట్టు శ్రీ మహంకాళి అంకాలమ్మ తిరుణాల సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సర్పంచ్ రెడ్యం రామకృష్ణారెడ్డి మంగళవారం పనులు ప్రారంభించారు. రహదారికి ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించడంతోపాటు ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. బుధవారం నుంచి మూడు రోజులపాటు అంకాలమ్మ తిరునాళ్ల నిర్వహించనున్నామని చెప్పారు. భక్తులకు తాగునీరు, సదుపాయాలు పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు తెలిపారు.

నేడు అంజాద్‌బాషా నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - కడప

వైసిపి కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్. బి. అంజాద్‌బాషా ఈనెల 24 కడప ఆర్‌ఓవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వద్ద నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఉదయం 9:30 గంటలకు కడపలోని తన నివాస కార్యాలయం నుంచి అంజాద్‌బాషా భారీ ర్యాలీతో నామినేషన్ వేసేందుకు బయలు దేరుతారు. నామినేషన్ సందర్భంగా నిర్వహించే ర్యాలీ కార్యక్రమానికి కడప నియోజకవర్గ ప్రజలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి తనను ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

ప్రజాశక్తి - చాపాడు

వేసవి సెలవుల కోసం ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తోన్న విద్యార్థులకు ఆరోజు రానే వచ్చింది. విద్యార్థులు ఇక 50 రోజుల పాటు పండగ చేసుకోవచ్చు. నేటి నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. సుమారు 50 రోజుల పాటు విద్యార్థులకు వేసవి సెలవులు. ఆ తర్వాత జూన్ 12 నుంచి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. ఈ మేరకు ఇప్పటికే అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కస్తూరిబా, ఎపి మోడల్ స్కూల్, బిసి, ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ వసతి గృహాలు మంగళవారంతో మూతపడ్డాయి. హాస్టల్లోని విద్యార్థులను వారి తల్లిదండ్రులు పిల్లలను ఊర్లకు తీసుకువెళ్లారు. ఏడాది పాటు పుస్తకాలు, పరీక్షలతో కుస్తీ పట్టిన విద్యార్థులు వేసవి సెలవుల్లో హాయిగా ఎంజాయ్ చేసేందుకు రెడీ అవుతున్నారు.అయితే ఈ ఏడాది ఎండలు మండి పోతున్నాయి. పెద్దలే ఆ వేడిని తట్టుకోలేకపోతున్నారు. ఇక చిన్నారుల పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సెలవుల్లో క్రీడలు, వృత్తి నైపుణ్యం, సృజనాత్మక కళలు, విద్యార్థుల దాచిన సామర్థ్యాలపై దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.

ఆనందంగా ఇంటికెళ్తున్న విద్యార్థినులు

కేంద్ర కారాగారాలను సందర్శించిన జడ్జి

ప్రజాశక్తి - కడప

సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రెటరీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ మంగళవారం పురుషుల, మహిళల కేంద్ర కారాగారాలను సందర్శించారు. అక్కడ ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, న్యాయ సహాయం రక్షణ సలహా వ్యవస్థను, పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చని పేర్కొన్నారు. లీగల్ ఎయిడ్ క్లినిక్‌లో ఉన్న పారా లీగల్ వాలంటరీలతో మాట్లాడుతూ ఖైదీల సమస్యలు ఏవైనా ఉంటే అర్జీల రూపంలో తీసుకొని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు పంపుతామని చెప్పారు. ఖైదీలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఖైదీల భోజనాలను పరిశీలించారు, ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ జవహర్ బాబు, కృష్ణవేణి, పారా లీగల్ వాలంటీర్లు, ఖైదీలు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు

చెన్నూరు : ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులు నుంచి ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండలాల పరిధిలోని రహదారుల పక్కన చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అమరావతి మైత్రి సమితి గౌరవ అధ్యక్షులు కాశీభట్ల సత్య సాయి నాథ శర్మ అన్నారు. ఈసందర్భంగా ఆయన మంగళవారం మధ్యాహ్నం మండలంలోని రామనపల్లె బిసి కాలనీ వద్ద అమరావతి మైత్రి సమితి అధ్యక్షులు పెద్ద బుద్ది వెంకట శివప్రసాద్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రదేశాల కూడలిలా వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా అటు ప్రజలకు, ఇటు బాటసారులకు, ప్రయాణికులకు దాహార్తిని తీర్చేందుకు ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు, కార్యక్రమంలో రామన చంద్రమోహన్ రెడ్డి, తుపాకుల జనార్దన్ రెడ్డి, దేవి రెడ్డి మాధవరెడ్డి, అమరావతి మైత్రి సభ్యులు బరకం శంకరయ్య, పెంచలయ్య, శివకుమార్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

ఎర్రగుంట్ల : మండల పరిధిలో ఎన్నికలకు హాజరయ్యే సిబ్బందికి స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సభాభవనంలో మంగళవారం శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. పోలింగ్ కేంద్రంలో నిర్వహించాల్సిన విధివిధానాలను వీడియో చిత్రీకరణ ద్వారా మండల తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపిడిఒ జాషువా అధికారులకు వివరించారు. ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, ఏ ఒక్క రాజకీయ పార్టీ వైపు పని చేయరాదని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ, ఎంపిడిఒ కార్యాలయాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు పాల్గొన్నారు.

పస్తం అంజికి సన్మానం

కడపసిటీ : ఆంధ్రప్రదేశ్ బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కడప నగరం 48 డివిజన్‌లో కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నియమితులైన బేడా బుడగ జంగం నాయకులు పస్తం అంజిని బేడా బుడగ జంగం కులసంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుడగ జంగాల ఎం జమ్మయ్య నాలాప్పు రాముడు మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం కష్టపడతారని చెప్పారు. కార్యక్రమంలో బుడగ జంగం నాయకులు సి. పెంటయ్య, పి. శ్రీను, డి.శంకర్, పెద్ద వెంకటయ్య, వినోద్ కుమార్, డి.రాముడు, రాజశేఖర్, జమ్మయ్య, వెంకటయ్య సింగోటం ఆంజనేయులు, వెంకటయ్య చిత్తారి పెద్దన్న పాల్గొన్నారు

ప్రజలు జాగ్రత్తలు వహించాలి : సిఐ

ఎర్రగుంట్ల : మండల వ్యాప్తంగా ప్రజలు ఎవరైనా వేసవి సెలవుల నిమిత్తం ఊరికి వెళ్తుంటే తగు జాగ్రత్తలు వహించాలని సిఐ ఈశ్వరయ్య సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా ఊరెళ్లే ముందు పోలీస్‌స్టేషన్‌లో ఎల్ హెచ్ ఎం ఎస్ ద్వారా సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఊరెళుతున్నట్లు పోస్ట్ చేయరాదని ప్రజలకు సూచించారు. ఊరికి వెళ్ళవలసి వస్తే బంగారు వెండి, ఇతర విలువైన ఆభరణాలు డబ్బులు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని, లేదా ఇంట్లోనే రహస్య ప్రదేశాలలో దాచుకోవాలని సూచించారు. ఇంటికి బలంగా ఉండే తాళం వేయాలని తెలిపారు. ఇరుగుపొరుగు వారికి విషయం తెలిపి నిఘా ఉండేటట్లు చూడాలని తెలిపారు. అనుమానాస్పదంగా వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేయాలని కోరారు.

ఏడీ సెట్ నోటిఫికేషన్ విడుదల

కడప అర్బన్ : కడపలోని డాక్టర్ వైయస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ కోర్సులలో ప్రవేశం పొందడానికి ఏడీ సెట్ 2024 నోటిఫికేషన్ ను విడుదల చేసినట్లు ఏడీ సెట్ కమిటీ చైర్మన్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, ఏడీ సెట్ కన్వీనర్ ఆచార్య ఇసి సురేంద్రనాథ్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఏడీ సెట్ 2024 నోటిఫికేషన్ ద్వారా 2024–25 విద్యా సంవత్సరంలో యానిమేషన్, అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్, స్కల్ప్చర్, ఫోటోగ్రఫీ, ఇంటీరియర్ డిజైన్‌లలో ప్రవేశం కోసం విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వెబ్సైట్ లో ఆన్‌లైన్ ద్వారా ఏప్రిల్ 23, 2024 నుంచి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ మే 22 అని తెలిపారు.

పారదర్శకంగా వ్యవహరించాలి

సింహాద్రిపురం : ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాలలో ఓపిఒలు విధి నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించాలని మాస్టర్ ట్రైనర్లు సివి భాస్కరరెడ్డి, మల్లేశ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఓపిఒలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ రోజున అనుసరించాల్సిన విధివిధానాలపై క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా ఇవిఎం నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు ఓపిఒలు ఏ పార్టీ నాయకులకు వత్తాసు పలకకుండా ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సింహాద్రిపురం డిప్యూటీ తాసిల్దార్ శిరీష ,ఆర్‌ఐ షేక్షావలి, రెవెన్యూ సిబ్బంది, ఓపిఒలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన బండి జకరయ్య

కడప అర్బన్ : ఎపిసిసి కార్యవర్గ సభ్యులు బండి జకరయ్య మంగళవారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా ఆధ్వర్యంలో వైసిపిలో చేరారు. 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ సేవ చేసిన సీనియర్ నేతలను వై ఎస్ షర్మిల పక్కన పెట్టించిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తన సతీమణితోపాటు వైసిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో చేరిన జకరయ్య స్థాయిని గుర్తించి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమకానికి సిఫార్సు చేస్తున్నామన్నారు.

రేపు ముద్దనూరు మండల సమావేశం

ముద్దనూరు : స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ చంద్ర మౌళీశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశంలో విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు పారిశుధ్యం, విద్యుత్, వ్యవసాయం, గృహాలపై చర్చించనున్నట్లు చెప్పారు. సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, కార్యదర్శులు, ఆయా శాఖల మండల అధికా రులు తప్పక హాజరు కావాలని ఎంపిడిఒ కోరారు. బినామీ ఎంపిటిసిలు, సర్పంచులకు సమావేశానికి అనుమతి లేదని ఆయన తెలిపారు.

ప్రతిపక్ష పార్టీలు ప్రజలను ఆదుకోలేదు

కడప : కరోనా కష్టకాలంలో ప్రతిపక్ష పార్టీలు ప్రజలను ఆదుకోలేదని, ఎన్నికల సమయంలో మాత్రమే ఓట్లు అడిగేందుకు ప్రజల వద్దకు వస్తున్నారని వైసిపి గల్ఫ్ కన్వీనర్ బిహెచ్ ఇలియాస్ అన్నారు. మంగళవారం బిహెచ్ ఇలియాస్ ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఐలు వైసిపి కడప పార్లమెంట్ అభ్యర్థి వై.ఎస్. అవినాష్ రెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్ బాషా గెలుపు కోసం పట్టణం పాలెం పాప య్య విధి 30వ డివిజన్ కార్పొరేటర్ షఫీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజల కోసం తపించే వైసిపి పార్టీని, అభ్యర్థులను ఈ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ షా హుస్సేన్, మజహర్ ఖాన్ ఎ. మల్లికార్జునరెడ్డి, ఎస్. యం. ఇలాహి, సాదిఖ్ లీడర్, షరీఫ్, ఇనాయత్, ఫైరోజ్, ఆన్సర్, జావేద్, సద్దాం, ఎన్‌ఆర్‌ఐలు పాల్గొన్నారు.

వైసిపి నుంచి కాంగ్రెస్‌లోకి వంద కుటుంబాలు

కడప : కడప నగరంలోని రాజారెడ్డి వీధిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అఫ్జల్ ఖాన్, వై.ఎస్. వివేకానంద రెడ్డి కుమార్తె సునీత సమక్షంలో 30వ డివిజన్‌కి చెందిన అబిద్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు పెద్దపీట

సింహాద్రిపురం : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తామని ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జంగారెడ్డి పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహద పడతాయన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మా రెడ్డి జయ భరత్ రెడ్డి, జోగి రెడ్డి, అబ్జుగుట్ట రఘునాథ్‌రెడ్డి పాల్గొన్నారు,

ద్వారకానగర్‌లో విగ్రహ ప్రతిష్ఠాపన

చాపాడు : మండల పరిధిలోని ద్వారకా నగర్‌లో బుధవారం నుంచి మూడు రోజుల పాటు శ్రీసీతాలక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్ర పెద్దమ్మ తల్లి ప్రతిష్ఠ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. బుధవారం గణపతి పూజతో ప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. 25న గురువారం యంత్రాభిషేకాలు, ప్రధాన హోమం, గ్రామోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. 26న శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీతారామ కళ్యాణం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా శుక్రవారం సేద్యపు ఎద్దులకు బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బండలాగుడు పోటీలలో విజేతలుగా నిలిచిన ఎద్దులకు మొదటి బహుమతి రూ. 30016, రెండవ బహుమతి రూ. 25016, మూడవ బహుమతి రూ. 20016, నాల్గవ బహుమతి రూ. 15016, 5వ బహుమతి 10016, 6వ బహుమతి 5016 అందజేయనున్నట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

రెడ్డెప్పరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుడి సేవలు ఎంతో విలువైనవి

ప్రజాశక్తి-పీలేరు

సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు మేకల రెడెప్పరెడ్డి సేవలు ఎంతో విలువైనవని ప్రధానోపాధ్యాయులు బత్తిన వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం పీలేరు మండలం, యనమలవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషియల్ టీచరుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ రెడ్డి అప్ప రెడ్డి నిరాడంబరులు, నిగర్వి, ఉన్నతమైన భావాలు కలిగిన వారిని ప్రశంసించారు. అంతే కాకుండా ఆయన విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి కూడా తన వంతు కృషి చేశారని కొనియాడారు. పదవీ విరమణ కార్యక్రమాన్ని కూడా సాధారణంగా నిర్వహించుకుని, తద్వారా మిగిలిన ఖర్చును అనాథ శరణాలయాలకు, మూగ, బదిర ఆశ్రమాలకు విరాళంగా ఇవ్వడానికి నిర్ణయించడం ఆయన ఉన్నత ఆశయాలకు నిదర్శనమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు రెడ్డప్ప రెడ్డి సేవలను కొనియాడారు.

మేకల కాపరిపై అడవిపంది దాడి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధి లోని అప్ప య్య రాజుపేట గ్రామా నికి చెందిన సుబ్బ య్య అనే వ్యక్తిపై అడవి పంది దాడి చేసిన ఘటన కల కలం రేపింది. వివ రాల్లోకి వెళితే తీవ్రమైన ఎండా కాలం కాబట్టి మేకలు నీరు తాగడానికి ఒక చిన్న గుంత దగ్గరికి వెళ్లి నీరు తాగుతున్న సమయంలో మేకలు మేపుకుంటున్న వ్యక్తి ఆ గుంత దగ్గరకు వెళ్ళగా అక్కడ ఉన్న అడవి పంది దాడి చేసిందని ఆ వ్యక్తి తెలియజేశారు. మండల వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు అక్కడక్కడ చోటు చేసుకుంటున్నా కూడా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని కొంత మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొట్టకూటి కోసం మేకలు మేపుకుంటున్న తమలాంటి ఎంతోమందిని, పంట పొలాలపై అడవిపందుల దాడి ఎక్కువైందని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అడవి పందులు బారి నుంచి వ్యవసాయ రైతులను, మేకలు మేపుకుంటున్న కాపర్లను రక్షించాలని కోరుతున్నారు. అకాల వర్షాల వల్ల, విపత్తుల వల్ల, పంటలు నష్టపోతున్న రైతులు అడవిపందుల రూపంలో కూడా భారీగా పంట నష్టం జరుగుతుందని రైతులు తమ వాదన వెళ్ళబోసుకుంటున్నారు. పంట పొలాల దగ్గరకు వెళ్లాలంటే భయమేస్తుందని ప్రతి ఏడాది ఏదో ఒక రూపంలో వ్యవసాయ రైతులు నష్టపోతున్నారని వెంటనే సంబంధిత అధికారులు స్పందించాలని రైతులు తెలిపారు.

అడవి పంది దాడిలో గాయపడ్డ సుబ్బయ్య

హోరాహోరీగా ప్రచారాలు

గడప గడపకు కార్యక్రమంలో ద్వారకనాథ్‌రెడ్డి

ఆదరించండి అభివృద్ధి చేస్తా

-ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ఆదరిస్తే నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిలో అగ్రగామిక నిలిపేందుకు శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రేణుమాకులపల్లి, ఎద్దులవారిపల్లెల్లో సర్పంచ్ మహమ్మద్‌అలీ, రెడ్డి నారాయణ, ఎంపిటిసిలు, సభ్యులు మహేష్‌ల ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం జరిగింది. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఎన్నికలలో రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడిని, ఎమ్మెల్యేగా తనకు గెలిపించేందుకు సహకరించాలన్నారు. ప్రజా ప్రతినిధులు నాయకుల్లో కార్యకర్తలు సమన్వయంగా అలు పెరగని కృషి చేసి వైసిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించి మరో మారు సంక్షేమ పాలన సాగేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం అందాలంటే వైసిపి అధికారంలోకి రావాలని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, సింగల్ విండో చైర్మన్ పద్మనాభరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి, నాయకులు రవిశంకర్, అమర్నాథ్ రెడ్డి, శ్రీరాములు, కరిముల్లా,రెడ్డెప్పరెడ్డి, ప్రకాష్, కో-ఆప్షన్ సభ్యుల్లో జమాల్ బాషా, మైనుద్దీన్ పాల్గొన్నారు.

వైసిపిలోకి 50 కుటుంబాలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని దళవాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మస్తాన్, గారాల మడుగు సర్పంచ్ షేక్ మహమ్మద్‌అలీ మంగళవారం రైల్వేకోడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 50 మంది అనుచర వర్గంతో వైసిపి తీర్థం పుచ్చుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వైసిపిలో చేరామని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ వైసిపి అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట పార్లమెంట్ రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి మిథున్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించి సిఎం జగన్మోహన్‌రెడ్డికి కానుక ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే మరోసారి జగన్ మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ నాగిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, దళవాయిపల్లి మాజీ సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, సిద్దు, రాము, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

గంగిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరుతున్న మస్తాన్

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రమైన కలకడలో పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు టిడిపిలో చేరారు. మండల కేంద్రమైన కలకడలోని ముస్లిం సోదరులు సుమారు 20 కుటుంబాలకు చెందిన వారు పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి వచ్చిన వారిని పార్టీ కండువా కప్పి కిషోర్ కుమార్‌రెడ్డి ఆహ్వానించినట్లు తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాలతో జనాకర్షణ :'నల్లారి'

కలకడ: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకం ద్వారా జనాలు ఆకర్షితులవుతున్నారని పీలేరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పీలేరు నియో జకవర్గం కలకడ మండలం కురవపల్లి, కత్తివారిపల్లి, గంగాపురం, గోపాల పురం, దొడ్డిపల్లి, వడ్డిపల్లి, దేవలపల్లి, రాతిగుంటపల్లి, ముడియంవారి పల్లి, చావిడికాడపల్లి, నావాబుపేటలలో నాయ కుల, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేపట్టారు. సూపర్ సిక్స్ పథ కాల గురించి ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండ లం లోని మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ప్రచారంలో నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

విద్యార్థులకు నగదు బహుమతి

విద్యార్థికి నగదు బహుమతి అందిస్తున్న శివారెడ్డి

ప్రజాశక్తి-గాలివీడు

జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు, స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కానాల శివారెడ్డి పదవ తరగతి పరీక్ష పలితాల్లో సైన్స్‌లో వందకు వంద మార్కులు తెచ్చుకున్న ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు వంతున నగదు బహుమతి అందించారు. మంగళవారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు 100కు 100 సైన్స్ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను పిలిపించి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఉన్నత విద్యలో కూడా మంచి ప్రతిభ సంపాదించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మండలానికి మంచి పేరు తీసుక రావాలని ఆకాంక్షించారు. సైన్స్‌లో వందకు వంద మార్కులు తెచ్చుకున్న మణికంఠ(577), జస్వంత్ (575), తేజవర్ధన్ (502)లను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మొహిద్దీన్, ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, మహమ్మద్‌గౌస్, నరేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద మహిళకు సంవత్సరానికి రూ.లక్ష

ప్రజాశక్తి-రాయచోటి

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే పేద మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు అందిస్తారని రాయచోటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్లాబకాష్ సతీమణి షేక్‌చాన్‌బేగం పేర్కొన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని పురవీధుల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఇంతవరకు, ఏ రాష్ట్రంలో ఏ పార్టీ కూడా అమలు చేయలేదున్నారు. మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ 9 గ్యారెంటీలు ఈ పథకాన్ని అమలు చేస్తామన్నారు. వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.4వేలు పింఛన్, వికలాంగులకు నెలకు రూ.6వేలు పింఛన్, యువ వికాసం ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్లా బకాష్‌కు ఒక అవకాశం ఇవ్వండి అని చెప్పి ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో డిసిసిచీఫ్ సెక్రటరీ అమీర్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అలీఖాన్, సేవల అధ్యక్షులు అమీర్‌బాషా, ఎస్‌సిసెల్ అధ్యక్షులు మంజునాథ్, మండల అధ్యక్షులు నూరుల్లా, పట్టణ ఉపాధ్యక్షుడు మహమ్మద్‌రఫీ, జిల్లా సెక్రెటరీ బషీర్, అహ్మద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పొరపాట్లకు అవకాశం ఇవ్వొద్దు

ప్రజాశక్తి-పీలేరు

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే సిబ్బంది ఏలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా మద్యం విక్రయాలు చేయాలని జిల్లా నిఘా విభాగ బృందం నోడల్‌అధికారి చంద్ర నాయక్ హెచ్చరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని పలు ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా మద్యం నియంత్రణ కోసం జిల్లా లోని మద్యం డిపోతో పాటు ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. సూపర్వైజర్లు స్టాకును ప్రతిరోజూ సరి చూసు కుంటూ ఉంటే షాపులో ఏలాంటి తేడాలు రావని అన్నారు. సంభందిత రిజిస్టర్ల ద్వారా నిల్వగల స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట డిటి జయసింహ, ఎస్ఇబి ఎస్ఐ రామ కృష్ణశాస్త్రి, ఎస్ఐ గాయత్రి, జిఎస్‌టి అధికారి హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

నేడు మాక్ పాలిసెట్ నిర్వహణ

రాయచోటి : పట్టణంలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ అభ్యర్థులకు మాక్ పాలిసెట్ నిర్వహిస్తున్నామని కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయచోటి పట్టణ, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి సంబేపల్లి, సుండుపల్లి తదితర ప్రాంతాల నుండి హాజరుకు పాలిసెట్ విద్యార్థుల కోసం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. మాక్ పాలిసెట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేశామని, ప్రతిభ కనబరిచిన, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రం మెమోంటోలను బహుకరిస్తామని పేర్కొన్నారు.

రామాయణంలోని ప్రతి పాత్ర సేవా ధర్మానికి ప్రతీక

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : రామాయణంలోని ప్రతిపాత్ర సేవా ధర్మానికి ప్రతీకగా నిలుస్తుందని టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ధర్మాచార్యులు వెంకటరమణ పేర్కొన్నారు. శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా రామాయణ సప్తాహం పేరుతో టిటిడి ధార్మిక ఉపన్యాసాలను నిర్వహిస్తోంది.

'ఎస్‌విఆర్'కు వంద శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కడప అర్బన్ : నగరంలోని సాయిపేటలోని ఎస్‌విఆర్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి వంద శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఆవుల సుధాకర్‌రెడ్డి తెలిపారు. పబ్లిక్ పరీక్షకు 21 మంది విద్యార్థులు హజరుకాగా అందరూ ఉత్తీర్ణులై వందశాతం ఫలితాలు సాధించారని చెప్పారు. వి.నవ్య 567 మార్కులతో మొదటి స్థానం, 529, 520 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాలను ఎ.వెంకటజ్యోత్స్న, ఎ.వి.ఆదిత్యలు సాధించారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించారు.

వి.నవ్య (567)

జ్యోత్స్న (529)

ఎ.వి.ఆదిత్య (520)

'పది'లో సత్తాచాటిన విద్యా కుసుమాలు

కె.స్రవంతి (562) కె.బ్లెస్సీ (556) ఎన్.మేఘన (547)

'పది' ఫలితాల్లో 'జెంఎంజె' విద్యార్థుల హవా

ప్రజాశక్తి-కడప

పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో జెఎంజె ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో స్థానిక తిరు పతి రోడ్డు సమీపంలో ఉన్న జెఎంజె ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 100 శాతం ఫలితాలను సాధించారని ప్రధానోపాధ్యాయులు మేరీరోస్‌రాణి తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో తమ విద్యాలయం నుంచి 28 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరుకాగా వారిలో 20 మంది విద్యా ర్థులకు 500లకు పైగా మార్కులు సాధించారని, 8 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరిలో కె.స్రవంతి 562 మార్కులు, కె.బ్లెస్సీ 556మార్కులు, ఎన్.మేఘన 547 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ప్రశాంత వాతావరణంతో పాటు నైతిక విలు వలతో కూడిన నాణ్యమైన విద్యను అందివ్వడమే లక్ష్యంగా తమ ఉపాధ్యాయులు బృందం కృషి చేసిందన్నారు.

ప్రతిభ చాటిన చిట్వేలి విద్యార్థులు

చిట్వేలి: పదవ తరగతి ఫలితాలలో చిట్వేలు మండలంలో 73 శాతంతో విద్యార్థులు ప్రతిభ చాటారు. మండల వ్యాప్తంగా 547మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయుగా418 మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెందారని ఎంఇఒ కోదండ నాయుడు తెలిపారు. పది ఫలితాలలో శ్రీ పద్మావతి పాఠ శాల విద్యార్థిని ఎస్.సౌమ్య 586 మార్కులు సాధించింది. ప్రభుత్వ పాఠశాలలు గాను చిట్వేలిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బుల్లు తేజశ్రీ 544 మార్కులు సాధించింది. ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో కరెస్పాండెంట్ ప్రసాద్‌రావు, సిబ్బంది

విజయఢంకా మోగించిన 'జ్ఞానోదయ'

మదనపల్లి : పది ఫలితాల్లో జ్ఞానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విజయ ఢంకా మోగించిందని కరస్పాండెంట్ కామకోటి ప్రసాదరావు తెలిపారు. పది ఫలితాల్లో రైజా బాను 592, పి.సౌమ్య 591, పి.జహీర 590 తోపాటు 590 నుంచి 580 వరకు ఐదుగురు, 580 నుంచి 570 వరకు నలుగురు, 560 నుంచి 550 వరకు ముగ్గురు మార్కులు సాధించారని తెలిపారు. 500 పైగా 41 మంది మార్కులు సాధించారని, గణితంలో 100 శాతం మార్కులు సాధించిన వారు పదిమంది, సైన్స్ లో వంద మార్కులు సాధించిన వారు 8 మంది, సోషల్ లో వంద మార్కులు సాధించిన వారు నలుగురు విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పది ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల బోధన సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రత్యేక పోటీపడుతూ ఫలితాల ముందుకు పోవడం నాణ్యమైన విద్యను అందించడం సమాజానికి అని వర్గాలకు విద్యను చేయడం మా ప్రత్యేకత అన్నారు.

597 మార్కులు సాధించిన శ్రావణి

మదనపల్లి :పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మదనపల్లికి చెందిన పాశికేయుడు శ్రీనివాసులు కుమార్తె జానం శ్రావణి ప్రతిభ కనబరిచింది. స్థానికంగా వున్న ఓ ప్రయివేట్ కార్పొరేట్ స్కూల్లో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచింది. శ్రావణిని ఉపాధ్యాయులు, హెచ్ఎం, స్థానికులు అభినం దించారు.

శ్రావణి(597)

'ఆదర్శ' విద్యార్థుల విజయదుందుభి

రామసముద్రం : పదవతరగతి ఫలితాల్లో మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను చాటుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మునిస్వామి నాయక్ తెలిపారు. మండల టాపర్‌గా ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎ.చందన నిలిచింది. ఈ విద్యార్థిని స్థానిక రామసముద్రం కేంద్రానికి చెందిన అమరనారాయణ కుమార్తె ఎ.చందన అత్యధిక మార్కులు 579 సాధించి మొదటి స్థానంలో నిలిచింది. చెంబకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని త్రిష 571 మార్కు ల సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఉత్తమ ప్రతిభ కన బరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

'శ్రీ భువన' విద్యార్థుల విజయకేతనం

పీలేరు : పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో పీలేరు శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో స్థానిక చిత్తూరు రోడ్డులోని శ్రీ భువన విద్యాలయం 100 శాతం ఫలి తాలను సాధించిందని శ్రీ భువ విద్యాలయం కరస్పాం డెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపల్ గుణలక్ష్మి అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో తమ విద్యాలయం నుంచి 59 మంది విద్యా ర్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరుకాగా వారిలో 31 మంది విద్యార్థులకు 500లకు పైగా మార్కులు సాధిం చారని, 53 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వీరిలో కె. మనోజ్ 580 మార్కులు, మహమ్మద్ ఆరిఫ్ 579 మార్కులు, సి.బి.సాయి కుమార్ రెడ్డి 573 మార్కులు పొందారన్నారు. శ్రీభువన విద్యాలయంలో విద్యార్థులకు ప్రశాంత వాతావరణంతో పాటు నైతిక విలు వలతో కూడిన నాణ్యమైన విద్యను అందివ్వడమే లక్ష్యంగా తమ ఉపాధ్యాయ బృందం కృషి చేస్తూందని అన్నారు.

మాట్లాడుతున్న కరెస్పాండెంట్ మాధవి

పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులదే ప్రధాన పాత్ర

పీలేరు: మన పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదం డ్రులదే ప్రధాన పాత్ర ఉంటుందని పీలేరు వివిఎస్ఎన్ సిద్దార్థ స్కూల్ కరస్పాండెంట్ వడ్లమూడి మాధవి అన్నారు. పది పరీక్షల్లో మంచి ర్యాంకులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆమె మంగళవారం అభినందన సభ నిర్వహించింది. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక వ్యాపార సంస్థ నిర్వహణలో ప్రతిరోజు లాభ నష్టాలను పరిశీలించినట్లే తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లల చదువుపై కూడా దృష్టి సారించాలని అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ఎప్పుడైతే బాధ్యతగా వ్యవహరిస్తారో అప్పుడే పిల్లల్లో పరివర్తన వస్తుందని ఆమె చెప్పారు. ఈసంస్థలో చదివిన విద్యార్థులు ఇప్పటికే 240 మంది వైద్యులుగా స్థిరపడ్డారని, అలాగే ఐఆర్ఎస్, ఐపిఎస్ వంటి కేంద్ర సర్వీసుల్లోనూ ఉద్యోగాలు సాధించారన్నారు. అనంతరం ఈ ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మంచి ఫలితాలు సాధిస్తూ ఉన్నత స్థాయి హోదాల్లో స్థానం సంపాదించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు సురేంద్ర, బాబునాయక్, బాలసు బ్రమణ్యం, చలపతి, గోవిందు, సిద్ధూహుస్సేన్, త్రివిక్రమ్, సురేంద్ర, రమేష్, నందకుమారి, యుగంధర నాయుడు, జనార్ధన్ రెడ్డి, హేమలత, బాలాజి, సాయి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వంద శాతం ఫలితాలు సాధించిన శ్రీ సాయిహైస్కూల్

సిద్ధవటం : మండలం లో శ్రీసాయి హై స్కూల్ విద్యార్థులు18 మంది పరీక్షలకు హాజరవ్వగా 18 మంది పాసై వంద శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి విజయకేతనం ఎగురవేశారన్నారు. నాగేశ్వరి 519 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిందన్నారు. అలాగే తులసిరామ్ – 510, శ్రీకాంత్ –506 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు.

శ్రీనలంద విద్యార్థుల ప్రభంజనం

సిద్ధవటం : మండలంలో శ్రీ నలంద విద్యార్థుల ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకట సుబ్బయ్య తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ శ్రీ నలంద స్కూల్ విద్యార్థిని బండి యశ్విని 575 మార్కులు సాధించి స్కూల్ మొదటి స్థానంలో నిలిచిందని, టి.భార్గవి 574 మార్కులతో ద్వితీయ స్థానం, బి ఐశ్వర్య 564 మార్కులు సాధించి పాఠశాల తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. పాఠశాల నుంచి 22 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 12 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించారు. 462 మార్కుల నుండి 499 మార్కుల మధ్య 10మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాం డెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణస్వామి ఉపాధ్యా యులు అభినందించారు.

హవా చాటిన వైష్ణవి స్కూల్ విద్యార్థులు

వీరబల్లి : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వీరబల్లి మండలంలో వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏడుగురు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని అన్నారు. బి. హసిని 557, యు. నితిన్ కుమార్ 546, ఆర్.మౌనిక 536, ఆర్.బంగారం 532, ఎస్. ఇర్షాద్ 516.ఎ. యశ్వంత్ కుమార్ 509, పి.జ్యోతి 505 ఉత్తీర్ణత సాధించారు.

ఇండియన్ పబ్లిక్ స్కూల్ విజయకేతనం

కలికిరి: పది ఫలితాలలో ఇండి యన్ పబ్లిక్ స్కూల్ విజయ కేతనం ఎగురవేసింది. 2023–24 విద్యా సంవత్సరంలో మండలంలోని ఇండియన్ ఆర్మిక ఇండియన్ పబ్లిక్ స్కూల్ 100శాతం ఉత్తీర్ణతతో విజయ ంకేతనం ఎగురవేసింది. పాఠ శాలలో 31 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 31 మంది అత్యుత్తమ ఫలితాలతో ఉత్తీర్ణత సాధించారు. అర్పాభానం 576 మార్కులతో మొదటి స్థానం, 571 మార్కులతో జె.లిఖిత రెండో స్థానం, 570 మార్కులతో ఎండి నాజర్ షోయబ్ ను మూడో స్థానం సాధించారు. 500 పై చిలుకు మార్కులతో 13 మంది సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యా ర్థులను కస్పాండెంట్ వై.ఆదినారాయణరెడ్డి, ప్రధానో పాధ్యాయుడు, సిబ్బంది అభినందించారు.

అర్పాభానం(576)

రాయచోటి 'శ్రీచైతన్య' ప్రభంజనం

రాయచోటి: పదవ తరగతి ఫలితాల్లో స్థానిక శ్రీ చైతన్య విద్యార్థులు మరోసారి టౌన్ టాపర్స్ గా నిలిచి తమసత్తా చాటారని కడప డివిజన్ ఎజిఎం డి.రమణయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్ టాపర్స్ తాతిరెడ్డి నవ్య , కంచెట్టి మనోజ్ఞ, వేముల యోజిత, షేక్. అహ్మద్ అలీ లు 593 మార్కులు సాధించారన్నారు. ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్‌బాషా మాట్లాడుతూ మొత్తం 268 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 17 మంది 590 కి పైగా మార్కులు సాధించారని అన్నారు.168 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించి రాయచోటిలో శ్రీచైతన్యకు తిరుగులేదని నిరూపించారన్నారు. 590 పైగా మార్కు లు సాధించిన విద్యార్థులు వారి తల్లిదం డ్రులను ఆయన ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో చదివి ఉన్నత చదువులు పూర్తిచేసుకుని ఉన్నత పదవులను చేపట్టి పేరుప్రతిష్ఠలను సంపాదించాలని ఆయన న్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ఎస్.నాగరవేంద్ర, వి.శివార్జునరెడ్డి, బి.వి ప్రసన్నకుమారి, కె.రాధిక, వైస్.ప్రిన్సి పల్ కె.జీవా నందం, డీన్‌లు అల్లాబక్ష్, సురేష్, జి.ప్రసాద్ లోకేష్, ఇన్చార్జిలు హరీష్,యమ్.కిరణ్ ఎఒలు కె.వెంకట్రాజు, బి.ధనాజ నేయులు జి.రవి, రామనాథరెడ్డి పాల్గొన్నారు.

'గౌతమ్' విద్యార్థుల విజయదుందుభి

గాలివీడు : 2023–24 సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో గౌతమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి జి.మౌనిక (592) మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యధిక మార్కుల తో చరిత్ర సృష్టించిన గౌతమ్ పాఠశాల విజయంపై యాజ మాన్యం సైజు థామస్, షింటో ఇమ్మనుయేల్ హర్షం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో 22 మంది విద్యార్థులు 500 కుపైగా మార్కులు సాధించగా, 11 మంది విద్యార్థులు 550కుపైగా మార్కు లతో ప్రతిభ చటారన్నారు. వారిలో ముస్కాన్(585), బి.ఉమేష్(574), టి.శ్రీనివాసులు రెడ్డి(571), బి.తను జారెడ్డి(570), బి.శ్రీకాంత్ రెడ్డి(568), డి.భవిత (566) డి.విజయ్ భాస్కర్(565), ఎమ్.అభినయ్ శ్రీ(564), ఎస్.అబ్దుల్‌కలాం(563), ఎస్.రేహాన్(558), నిహారిక(558) మార్కులను సాధించి అత్యుత్తమ ప్రదర్శనతో మెరుగైన ఫలితాలు సాధించడంతో సంతోషం వ్యక్తం చేశారు.

ద్వితీయ స్థానంలో 'శ్రీ ప్రత్యూష' విద్యార్థి

పుల్లంపేట : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రం లోని శ్రీ ప్రత్యూష హైస్కూల్ పెద్దిన ప్రసిస్సున్న సి.ప్రవీణ్ (576) మార్కులతో మండలంలోని ద్వితీయ స్థానంలో నిలవడం జరిగిందని కరస్పాండెంట్ కాసల భాను ప్రసాద్, ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి 28 మంది విద్యా ర్థులు పరీక్షకు హాజరుగా 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణ లయ్యారని తెలిపారు. పాఠశాలకు వందశాతం ఉత్తీర్ణత రావ డానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు, తల్లిదం డ్రులకు పాఠశాల కరస్పాండెంట్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవరాజు, సరళమ్మ, రహిమాన్, సురేష్, ఈశ్వరయ్య, రవి, సుధాకర్‌లకు కరస్పాండెంట్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

శ్రీకల్యాణ్ (576)

బాలికలదే పైచేయి

వాల్మీకిపురం:: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండలంలోని చింతపర్తి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కీర్తన 600 మార్కులకు గాను 579మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు హెచ్ఎం రెడ్డెప్పరెడ్డి అన్నారు.మండలంలోని శ్రీ విద్యాజ్యోతి చిల్డ్రన్స్ అకాడమీ స్కూల్ విద్యార్థిని కె.దీక్షిత 578 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచగా, చింతల హేమసాయికుమార్ రెడ్డి 570 మార్కులు సాధించగా మూడవ స్థానంలో నిలచగా, వల్లిగట్ల లిఖిత 566 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎస్ఎన్ కుమార్ తెలిపారు. అలాగే మండలంలోని గండబోయనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మిస్బా తస్నీమ్ 576 మార్కులతో మండల నాల్గొవ స్థానంలో నిలవగా, స్థానిక మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని షర్మిల 561 మార్కులు సాధించి మండల ఐదవ స్థానంలో నిలవగా, స్థానిక డాక్టర్.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన ఎంటిఎస్ లక్ష్మీ ప్రియ 551 మార్కులు, కొత్తమంచూరు జడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన నజీన్‌రుక్సర్ 543 మార్కులు, స్థానిక స్వతంత్ర భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని దివ్య 534 మార్కులు సాధించినట్లు ఎంఇఒ వెంకటరత్నం తెలిపారు. మండలంలో మొత్తం 549 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 453 మంది విద్యార్థులు పాస్ కాగా, 96 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు.

అత్యుత్తమ ఫలితాలతో బాలాజీ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-జమ్మలమడుగు రూరల్

బాలాజీ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలను సాధించారని ఆ హై స్కూల్ డైరెక్టర్ రవీంద్రా రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక బాలాజీ హైస్కూల్ నందు ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉత్తమ ఫలితాలను సాధించడంలో ప్రతి ఏడాది తమ స్కూలు ముందు వరుసలో ఉందన్నారు. 2023– 24 విద్యా సంవత్సరంలో 600 మార్కులకు గాను బి.అమృత 590 మార్కులతో అద్భుత ప్రదర్శన కనపరిచిందన్నారు. 587 మార్కులతో జ్యోతి స్వరూప, 585 మార్కులతో ఎస్ఎండి మాలిక్, 581 మార్కులతో తేజస్, 575 మార్కులతో కె పూజిత లు ఉన్నారన్నారు. మొత్తం 134 మంది పరీక్ష రాయగా 100% ఉత్తీర్ణత సాధించారన్నారు. 67 మందికి 500 పైన మార్కులు వచ్చాయన్నారు. పరీక్ష రాసిన ప్రతి ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 మార్కులు వచ్చాయన్నారు. అమృత, జ్యోతి స్వరూప, పూజిత ముగ్గురు అమ్మాయిలు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారని వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు అన్నారు. తెలుగు, హిందీ, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులలో నూటికి నూరు మార్కులు వచ్చాయన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థు లకు, తల్లిదండ్రులకు అభినం దనలు తెలిపారు.

బి.అమృత (590) వి.జ్యోతి స్వరూప (587) తేజస్ (581)

'పది'లో విద్యార్థుల ప్రతిభ

వంద శాతం ఫలితాలు సాధించిన 'గీతాంజలి'

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

పదో తరగతి ఫలితాల్లో గీతాంజలి ఉన్నత పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలను సాధించారు. ఈ పాఠశాల నుచి 44మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 44మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో జ్ఞానప్రసూన 580 మార్కులు సాధించగా సొంజయ్ చరణ్ 574 మార్కులు తెచ్చుకున్నాడు. 500 పైబడి మార్కులు సాధించిన వారు 22 మంది ఉన్నారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులకు, సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి కరస్పాండెంట్ శివరామిరెడ్డి, హెచ్ఎం సూర్యకుమారి శుభాకాంక్షలు తెలిపారు.

జ్ఞాన ప్రసూన సొంజయ్ చరణ్

విద్యార్థులకు మిఠాయిలు తినిపిస్తున్న ఎంఇఒ శివప్రసాద్

'పది' ఫలితాల్లో 72 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో 821 మంది విద్యార్థులకు గాను 653 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. జీవనజ్యోతి పాఠశాలకు చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి 584 మార్కులతో మండలంలోనే మొదటి స్థానంలో నిలువగా, ఆ తర్వాత రెండు,మూడు స్థానాల్లో 582 మార్కులతో డిఎవి పాఠశాలకు చెందిన ఆయేష్ కౌసర్, గురు ప్రణతి నిలిచారు. పొట్లదుర్తిలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన జస్వంత్ కుమార్‌రెడ్డి, స్రవంతి, అర్జున్ విద్యార్థులు 577, 570, 565 మార్కులతో రాణించారు. మండల వ్యాప్తంగా వెంకటేశ్వర హైస్కూల్, ప్రగతి హైస్కూల్, కృష్ణ చైతన్య హైస్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, చిలమకూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యల్పంగా 51.25 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులందరికీ మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ తో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

మండలం ఫస్ట్ జస్వంత్

ప్రజాశక్తి - చక్రాయపేట

2023–24 పదవ తరగతి పరీక్షల్లో చక్రాయపేట మండలంలో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ-2 రామచంద్రారెడ్డి తెలిపారు. మండలంలో 263 మంది పరీక్షలు రాయగా 258 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కస్తూరిబా బాలికల విద్యా లయం, గండి గురుకుల పాఠశాల, చక్రాయపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిలేకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించగా నాగల గట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 97 శాతం, మహదేవపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 95 శాతం ఉత్తీర్ణత అయినట్లు తెలిపారు. నాగలగట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న దేశప్ప ఎద్దుల జస్వంత్ (585) సాధించి మండలం ప్రథమ, ద్వితీయ స్థానాల్లో అంజలి (583), తృతీయ స్థానంలో అబ్బాస్ (581) నిలిచారని తెలిపారు. నాగలగట్టుపల్లె గ్రామానికి చెందిన రైతు రామాంజనేయులు కుమారుడు జస్వంత్ మండలం ప్రథమస్థానంలో రావడంతో ఉపాధ్యాయులు, పలువురు అభినందించారు.

జస్వంత్

'శ్రీ రవీంద్ర' ప్రభంజనం

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

పదవతరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక మిట్ట మడివీధిలోని శ్రీ రవీంద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన విద్యార్ధి టి.వాసుదేవరెడ్డి 594 మార్కులు సాధించి పట్టణ ద్వితీయ స్థానం సాధించారు. రామ్‌చరణ్, నిఖిల్ 591 మార్కులు సాధించారు. 64 మంది విద్యార్థులు హాజరు కాగా 43మంది విద్యార్థులు 500పైగా సాధించారు. అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్‌లు పల్లేటి ప్రభాకర్‌రెడ్డి, విష్ణుకుమార్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఖాదర్‌వలి, బాలపవన్, పుష్పవాణి అభినందించారు.

విజయ చిహ్నాన్ని చూపుతున్న విద్యార్థులు, కరస్పాండెంట్

ప్రతిభ చూపిన విద్యార్థులతో కరస్పాండెంట్ రమణారెడ్డి

అద్భుత ఫలితాలు సాధించిన 'ఉషాకిరణ్'

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల అద్భుత ఫలితాలు సాధించిందని కరస్పాండెంట్ బి. ఎన్. రమణారెడ్డి తెలియజేశారు. పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు ఉషాకిరణ్ పాఠశాల విద్యార్థులు 114 మందిపరీక్షలకు హాజరు కాగా 100% ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. 580 కి పైగా మార్కులు 10 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. కల్లూరు మనోజ్ఞ 588, వి.జన్విత 585, ఎం. తనుశ్రీ 584, సి. భవిత 584 మార్కులు సాధించారని ఆయన తెలిపారు. 500కు పైగా మార్కులు 86 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

'వికాస్'కు వంద శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - కడప

సోమవారం విడుదలైన ఎస్ఎస్ సి-2024 ఫలితాలలో వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. బి. హర్షిత రెడ్డి 592 సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచారు. అలాగే ఎస్. లక్ష్మీ లహరి 581 మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు స్కూల్ కరెస్పాండెంట్ వికాస్ హరి కృష్ణ అభినందనలు తెలియజేశారు. ఘన విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు, కష్టపడ్డ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

హర్షిత రెడ్డి ని అభినందిస్తున్న స్కూల్ కరస్పాండెంట్ వికాస్ హరికృష్ణ

వేముల మండల టాపర్‌గా వాసవి

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

పదో తరగతి పరీక్ష ఫలితాలలో పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలో ఉన్న కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థిని పసుపులేటి వాసవి 600 మార్కులు గాను 577 మార్కులు సాధించి వేముల మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. వాసవికి అభినందనలు తెలిపారు. పాఠశాలలో 39 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారని అన్నారు. వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 118 మంది ఉత్తీర్ణులయ్యారు. గొల్లల గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 18 మంది పరీక్ష రాయగా అందరూ పాసయ్యారు. సాగేలేరు జిల్లా పరిషత్ పాఠశాలలో 19 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 18 మంది, వి. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా 256 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, నలుగురు మినహా అందరూ ఉత్తీర్ణులయ్యారు. పులివెందుల పట్టణంలో ఉన్న స్వామి వివేకానంద పాఠశాలకు చెందిన లింగాల మండలం లోపటనూతల గ్రామానికి చెందిన రైతు వేలూరు మహేశ్వర్ రెడ్డి కూతురు వేలూరు జనార్దని 600 మార్కులు గాను 573 సాధించింది.

పసుపులేటి వాసవి వేలూరు జనార్దని

ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -వల్లూరు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎం. సురేష్ బాబు తెలిపారు. సోమవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 100 శాతం విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు. జి. వెంకట సాయి 578, ఎస్. సిరాజుద్దీన్ 577, డి.అక్షిత రవీంద్ర 575 , సాహితీ 570, శ్రీనిజ 569, అధిక మార్కులు సాధించి ఆదర్శ పాఠశాల టాపర్లుగా నిలిచారు. అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

వెంకట సాయి సిరాజుద్దీన్

'జీవనజ్యోతి' విజయదుందుభి

ప్రజాశక్తి-ప్రొద్దుటూరు

'పది' ఫలితాల్లో జీవనజ్యోతి విద్యా సంస్థల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. విజయ చరణ్ 594 మార్కులు సాధించాడు. ఆఫ్రిన్ 592 మార్కులు సాధించింది. పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు 589 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ వై.అమర్‌నాథరెడ్డి ప్రధానోపాధ్యాయుడు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ క్రమశిక్షణతోఅర్థవంతంగా ప్రణాళికబద్ధంగా చదివితే అత్యున్నత మార్కులు సాధించవచ్చన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

విజయ్‌చరణ్ ఆఫ్రిన్

విద్యార్థులతో కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి

పవన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కడప అర్బన్

పదవ తరగతి ఫలితాల్లో పవన్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించాలని కరస్పాండెంట్ లెక్కల జోగిరామిరెడ్డి పేర్కొన్నారు. కె.దీపక్ రెడ్డి 589, నవ్య శ్రీ 582, అబ్దుల్ అజిత్ 580 మార్కులు సాధించారని చెప్పారు. 60 మంది 500 కు పైగా మార్కులు, 35 మంది 550 కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి

'శ్రీ చైతన్య' విజయకేతనం

ప్రజాశక్తి - వేంపల్లె

పదోతరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల ప్రభంజనం సృష్టించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి చెప్పారు. పరీక్షలకు 169 మంది విద్యార్థులు హాజరు కాగా అందరూ ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. 590 మార్కులు సాధించిన విద్యార్థులు ఐదుగురు, ఉండగా, 580 మార్కులు పైన సాధించిన విద్యార్థులు 24 మంది ఉన్నట్లు చెప్పారు. 550 మార్కులు పైన సాధించిన విద్యార్థులు 101 ఉండగా 500 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 152 మంది ఉన్నట్లు చెప్పారు. పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి అభినందించారు. అలాగే విద్యార్థులు అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు.

అభినందనలు తెలుపుతున్న పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి

'నారాయణ స్కూల్' హవా

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో వేంపల్లె నారాయణ స్కూల్ ప్రభంజనం సృష్టించిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి తెలిపారు. పబ్లిక్ పరీక్షలకు 92 మంది విద్యార్థులు హాజరు అయినట్లు చెప్పారు. 500కు పైగా 74 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు చెప్పారు. 400 పైన 18 మంది విద్యార్థులు మార్కులు సాధించి వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. 592 మార్కులతో భవ్యశ్రీ, 591 మార్కులతో చంద్రహాసిని స్కూల్ టాపర్ గా నిలిచారని చెప్పారు. రాబోయే అకడమిక్ లో కూడా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని కరస్పాండెంట్ నారాయణరెడ్డి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

మెరిసిన పాయసంపల్లె పాఠశాల విద్యార్థులు

ప్రజాశక్తి - వేంపల్లె (వీరపునాయునిపల్లె)

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో వీరపునాయునిపల్లె మండ లంలోని పాయసంపల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆ పాఠశాల హెచ్ఎం ఆదిబోయిన మురళీ కృష్ణ తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. 34 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 32 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఫస్ట్ క్లాస్ డిస్టింక్షన్ను పొందినట్లు చెప్పారు. 2 మంది విద్యార్థులు సెకండ్ క్లాస్ పొందినట్లు తెలిపారు. 15 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా మార్కులు సాధించినట్లు చెప్పారు. పాయసంపల్లె ప్రభుత్వ పాఠశాలలో అగ్రగామిగా సాయి నాగేంద్ర 569 మార్కులు సాధించి నిలిచినట్లు చెప్పారు. రెండవ స్థానంలో జి. పావ అనే విద్యార్థి 560 మార్కులు సాధించగా సైరా భాను అనే విద్యార్థి హిందీలో 97 మార్కులు సాధించినట్లు చెప్పారు. పాయసంపల్లె విద్య వారసత్వానికి గర్వకారణం అన్నారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న హెచ్ఎం మురళీకృష్ణ

జమ్మలమడుగు విద్యార్థుల ప్రభంజనం

జమ్మలమడుగు రూరల్ : పదవ తరగతి ఫలితాలలో జమ్మల మడుగు ప్రయివేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. సోమవారం విడుదలైన పరీక్ష ఫలితాలలో టికెఆర్ జీవన్‌జ్యోతి హైస్కూల్‌కు చెందిన విద్యార్థి 594 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించగా, 592 మార్కులతో పద్మావతి హైస్కూల్ కు చెందిన ఎం.జశ్విక శరణ్య, 590 మార్కులతో బాలాజీ హై స్కూల్‌కు చెందిన బి అమృత, 589 మార్కులతో గౌతమ్ స్కూల్ కు చెందిన శివ జితేంద్ర రావు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు అమర్నాథ్ రెడ్డి, చంద్రబాబుల రెడ్డి, బైరెడ్డి దీప్తి నిఖిలా రెడ్డి, లక్ష్మిరెడ్డి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించిన గోవిందయ్యపల్లి జడ్‌పి హైస్కూల్

బి.కోడూరు: మండలంలోని గోవిందాయపల్లి జడ్పి హైస్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సంవత్సరం 22 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. బోరెడ్డి లక్ష్మీదేవి అనే విద్యార్థిని 554 అత్యధిక మార్కులు సాధించింది. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల సహకారంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు విద్యాబోధన చేయడం వల్ల వందశాతం ఉత్తీర్ణత సాధించామని హెచ్ఎం పుల్లయ్య, సహ ఉపాధ్యాయులు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న గ్రామస్తులు, నాయకులు

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

ఖాజీపేట : పది పరీక్ష ఫలితాలలో సర్వార్‌ఖాన్‌పేట ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సిద్దారం సమీనా అనే విద్యార్థి 544 మార్కులు సాధించి ఉర్దూ మీడియంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్యను బోధించి మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల ఆ పాఠశాల హెచ్‌ఎం విజయ భాస్కర్ రెడ్డిని మంగళవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. టిడిపి జిల్లా సంయుక్త కార్యదర్శి కమలాపురం గౌస్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

శివభాస్కర్‌రెడ్డి సేవలు మరువలేనివి

సింహాద్రిపురం : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ విరమణ తప్పని సరి అని జిల్లా సైన్స్ అధికారి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బలపనూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. శివ భాస్కర్‌రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ భాస్కర్ రెడ్డి ఎక్కడ పనిచేసినా విద్యార్థుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశామని తెలిపారు. ఆయన సేవలు మరువలేనివని అని కొనియాడారు. లింగాల ఎంఇఒ నారాయణరెడ్డి, సింహాద్రిపురం ఎంఇఒ 2 శారద, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రామ్మోహన్‌రెడ్డిమాట్లాడుతూ శివ భాస్కర్ రెడ్డి సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు విశ్వనాథరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సజ్జల రమణారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా టాపర్లకు అభినందనలు

విద్యార్థిని అజితను, తల్లిదండ్రులను అభినందిస్తున్న డిప్యూటీ డిఇఒ

ప్రజాశక్తి - ముద్దనూరు

మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి తుమ్మలూరు అజిత 590 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖాధికారి కృష్ణప్ప, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, ముద్దనూరు ఎంఇఒలు సుబ్బారావు, నాగేశ్వరనాయక్ మంగళవారం అజితను, తల్లిదండ్రులను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఒ మాట్లాడుతూ ముద్దనూరు, ప్రొద్దుటూరు, దువ్వూరు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పది పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవడం గర్వ కారణం అన్నారు. ప్రొద్దుటూరు వసంత పేట మున్సిపల్ హై స్కూల్ విద్యార్థి బి.దివ్యశ్రీ 589 మార్కులతో జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిందన్నారు. దువ్వూరు మండలం లోని మాచినపల్లె జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జి.సుమిత్ర 588 మార్కులు సాధించి జిల్లాలో మూడవ స్థానంలో నిలిచిందన్నారు. ముగ్గురు విద్యార్థులు ప్రొద్దుటూరు డివిజన్ నుంచి కడప జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వీతీయ, తృతీయ స్థానాలు సాధించడం గర్వంగా ఉందని కొనియాడారు. భవిష్యత్తులో బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులను,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందాన్ని,తల్లిదండ్రులను అభినందించారు. **పోరుమామిళ్ల :** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 595, 594, 586, 586, 584, 584, 583, 582, 582, 580 ఇలా టాప్ మార్కులతో విజయదుందుభి మోగించామని శ్రీవెంగమాంబ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చైర్మన్ గుర్రం పుల్లప్పనాయుడు తెలిపారు. 82 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 29 మందికి 550కి పైగా, 51 మందికి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. టాప్ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. 595,594 మార్కులు సాధించిన విద్యార్థినిలు ఎస్. కృష్ణవేణి, ఎన్. మానస తల్లిదండ్రులు మాట్లాడుతూ తమకు చాలా ఆనందంగా ఉందని, వ్యవసాయం చేసుకుంటూ కష్టపడి తమ అమ్మాయిలని చదివించామన్నారు. పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం. నాగలింగేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపల్ జి. దిలీప్ కుమార్ , పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల చైర్మన్

మంచినీటి పథకాల పరిరక్షణకు చర్యలు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో నెలల తరబడి శుభ్రం చేయని అధ్వానంగా ఉన్న మంచినీటి పథకాల పరిరక్షణకు పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టారు. మంగళవారం ప్రజాశక్తిలో మంచినీటి పథకాల ప్రస్తుత పరిస్థితిపై 'నీటి పథకాల పరిరక్షణ గాలికి' అనే శీర్షిక ప్రచురితమైంది. స్పందించిన ఇఒపిఆర్‌డి రాధాకృష్ణవేణి పంచాయతీ కార్యదర్శులను మంచినీటి పథకాలను శుభ్రం చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని గ్రామాలలో మంచినీటి పథకాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి ట్యాంకులను వెంటనే శుభ్రం చేయించాలని ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో మంగళవారం మంచినీటి పథకాలను శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా ఇఒపిఆర్‌డి రాధాకృష్ణవేణి మాట్లాడుతూ మంచినీటి పథకాలను తరచూ శుభ్రం చేయించాలని సిబ్బందికి సూచించామన్నారు. కొన్ని గ్రామాలలో నీటి కొరత ఉండటం వల్ల మంచినీటి పథకాలకు నీటిని నింపకుండా నేరుగా నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచినీటి పథకాలను అధికారులు శుభ్రం చేయించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

శుభ్రం చేస్తున్న పంచాయతీ సిబ్బంది

జోరుగా ప్రచారాలు

ప్రచారం నిర్వహిస్తున్న మారెడ్డి చందన, టిడిపి నాయకులు

ప్రజా సంక్షేమం టిడిపితోనే సాధ్యం

పులివెందుల రూరల్ : ప్రజా సంక్షేమం టిడిపితోనే సాధ్యమని టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీ, ఎర్రగుడి పల్లెలో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి తమ్ముని కుమార్తెలు డాక్టర్ మారెడ్డి సాహితీరెడ్డి, మారెడ్డి మేఘనా రెడ్డి, తమ్ముని భార్య మారెడ్డి చందన, మారెడ్డి రామ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో గురించి వివరించారు. ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి, ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిలకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తూగుట్ల సిద్ధారెడ్డి, తూగుట్ల రామ చంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ తూగుట్ల మధు సూదన్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి రాష్ట్ర కార్మిక సంఘ అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అన్నా రెడ్డి ప్రసాద్ రెడ్డి,హరిప్రియ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

దువ్వూరు : మండల కేంద్రమైన దువ్వూరులో ఎన్నికల ప్రచారంలో భాగంగా, కడప ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లి రఘురామిరెడ్డి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేసి ఉంటే ఓటు వేయాలని కోరారు. వారి వెంట ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, శెట్టిపల్లి నాగిరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

వేంపల్లె : వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, మే 13న నిర్వహించే ఎన్నికల్లో టిడిపికి ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామ మునిరెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కత్తులూరు, తాటిమాకులపల్లె, మిట్టపల్లె, మల్లెపల్లె గ్రామాల్లో టిడిపి నాయకులతో కలిసి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రామ మునిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి టిడిపి పార్టీకి చెందిన సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. . కార్యక్రమంలో కత్తులూరు టిడిపి నాయకులు ప్రసాద్ రెడ్డి, ఎల్. రామగింగిరెడ్డి, సోమశేఖర్ రెడ్డి, వీర భైరవరెడ్డి, మల్లికార్జున, నాగసుబ్బయ్య, మల్లి రెడ్డి, వెంకట బైయపురెడ్డి, వీర లింగేశ్వరరెడ్డి, రామగంగిరెడ్డి, బాల స్వామిరెడ్డి, మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్, ఆర్ వి రమేష్, తెలంగాణ వలి, మహమ్మద్ ఇనాయతుల్లా, వేమా కుమార్, డక్కా రమేష్, జబిబుల్లా, పీరా సాహెబ్, కరీముల్లా, వెల్డింగ్ బాష, ఫయాజ్, గోగుల మల్లికార్జున పాల్గొన్నారు.

ఎన్‌డిఎ కూటమిని ఓడించండి

పోరుమామిళ్ల : రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి ఎన్‌డిఎ కూటమిని ఓడించాలని సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో' రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపి ఎన్‌డిఎ కూటమిని ఓడించాలని, నిరంకుశ వైసిపిని గద్దె దింపాలి' అనే కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంకుశ వైఖరితో దేశాన్ని, రాష్ట్రాలను పరిపాలిస్తున్న ఎన్‌డిఎ కూటమిని, వైసిపిని మే 13న నిర్వహించే ఎన్నికల్లో ఇంటికి పంపించి ప్రజా సంక్షేమం ప్రజల కోసం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని వారన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు షేక్ బీబి, జమాల్, ఓబులమ్మ, హంద్రయ్య వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

దువ్వూరు : పిసిసి మీడియా చైర్మన్ ఎన్. తులసిరెడ్డి, మైదుకూరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి గుండ్లకుంటా శ్రీరాములు మంగళవారం దువ్వూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం రాహు కేతువులుగా దాపురించాయన్నారు. ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, మద్యం, జూదం, డ్రగ్స్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చిందన్నారు.టిడిపి, జనసేన, జగన్ పార్టీలు బిజెపికి బానిసలు, కీలుబొమ్మలు అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి, టిడిపి, వైసిపి, జనసేన లను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కడప పార్లమెంటుకు షర్మిలా రెడ్డిని, మైదుకూరు అసెంబ్లీకి గుండ్లకుంట శ్రీరాములును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అమర్, ఉత్తాన్న, నాగరాజు, వినయ్, శంకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైసిపికి పట్టం కట్టండి

పులివెందుల రూరల్ : పట్టణంలో మంగళవారం రోటరీపురంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకు వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాస్‌రెడ్డిని ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన పథకాల కరపత్రాలను ప్రతి కుటుంబానికీ అందించారు. వైయస్ మనోహర్ రెడ్డి సతీమణి వెఎస్. ప్రమీలమ్మ 27 వార్డులో ప్రచారం నిర్వహించారు వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాలను ప్రజలకు వివరించి వైసిపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్చైర్మన్, సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్రెడ్డి, జేసీఎస్లు పార్నపల్లె కిషోర్, చంద్రమౌలి, కౌన్సిలరు కోడిరమణ, , కోఆప్షన్ మెంబరు దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్ రజియా, భార్గవి వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు

వేంపల్లె : వైసిపి పాలనలో ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు అందినట్లు నాయకులు వై.ఎస్. యువరాజ్‌రెడ్డి, జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని గిడ్డంగివారిపల్లి, ఆశోక్ నగర్ గ్రామాల్లో మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, స్థానిక నాయకులతో కలిసి వారు ఇంటింటికి వెళి వైసిపికి ఓట్లు వేయాలని కోరారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాలు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గిడ్డింగివారిపల్లె సర్పంచ్ రుక్మిణి, పద్మనాభం రెడ్డి, ఎంపిటిసి వరాలు, బక్కన్నగారిపల్లె సర్పంచ్ మల్లయ్య, వైసిపి యూత్ అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, హసన్, యూసుఫ్, బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, రాజ్‌కుమార్, నిసార్‌బాషా, మణి గోపాల్‌రెడ్డి, ముత్యాల ఆంజనేయులు, కటిక నాగేంద్ర, కటిక చంద్ర శేఖర్, భారతి, చాను, మహేష్, శ్రీకాంత్ రెడ్డి, హబిబ్, ఖదీర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

మైదుకూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు లింగన్న అన్నారు. మంగళవారం మైదుకూరు పట్టణంలోని 13, 14 వార్డులలో వైసిపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ షరీఫ్, మైదుకూరు వైసిపి నాయకుడు మూలే భరత్ కుమార్ రెడ్డి, వైసిపి మహిళా నాయకురాలు కిరణ్మయి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

ప్రొద్దుటూరు : రానున్న ఎన్నికల్లో మద్దతిచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యరిక్థ తనకు, కడప ఎంపీ అభ్యర్థి షర్మిలకు ఓట్లేసి గెలిపించాలని ప్రొద్దుటూరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నజీర్ కోరారు. మంగళవారం సర్వమత ప్రార్థనలు చేసి 25వ వార్డు నుంచి తొలిసారి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకిచ్చిన మాట మేరకు ఆరు సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. హస్తం గుర్తుపై ఓటేసి వేయించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, కాంగ్రెస్ నాయకులు గౌస్‌లాజం పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నజీర్

పశువులకు తప్పని వడదెబ్బ

జాగ్రత్తలు పాటించాలంటున్న పశువైద్యులు

ప్రజాశక్తి-చాపాడు

వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో ప్రతి ఒక్కరు వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు పాటిస్తున్నారు. పశువులకు వడదెబ్బ తాకిడి ఎక్కువ అవుతున్నది. ఏమాత్రం పశువులను ఎండకు వదిలేసిన వడదెబ్బ సోకి పశువు అనారోగ్యానికి గురి అవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండ తీవ్రతకు పశువు శక్తిని కోల్పోయి శక్తి సామర్థ్యాలు తగ్గుతాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా పాల దిగుబడిపై ప్రభావం పడుతుందని తెలుపుతున్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగడం, చెమట ఎక్కువగా బయటకు రావడం, దాహం అధికంగా పెరగడం, మేతసరిగా చేయకపోవడం, శ్వాస కష్టంగా ఉండటం గమనించవచ్చునని, ఎదకు నదిగా రాకపోవడం, గర్భస్రావాలు జరగడం వంటి సమస్యలు ఎక్కువ అవుతాయని వైద్యులు పేర్కొంటున్నారు. ఈ సమస్యలనుంచి పశువులను కాపాడుకోవాలంటే పలు యాజమాన్య పద్ధతులు తప్పవని మండల పరిధిలోని చిన్నగురువులూరు పశు వైద్యాధికారి సుదర్శన్‌రెడ్డి సూచిస్తున్నారు. **జాగ్రత్తలు:** పశువులను ఉదయం 10 గంటల వరకు చూత్రమే మేత కొరకు పంపి తరువాత గాలి తగిలే పాకలలో మాత్రమే ఉంచాలని సూచిస్తున్నారు. అవసరమైతే సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే

చిన్నగులవలూరులో ఎండలోనే కట్టేసిన పశువులు

తిరిగి వదలాలని సూచిస్తున్నారు. పాకలలో గాలి వెలుతురు ధారాళంగా ప్రసరించడానికి వీలుగా పాకల ఎత్తు సుమారుగా 12 అడుగుల వరకు ఏర్పాటు చేసుకోవలంటున్నారు. పాకలకు ఇరువైపులా ఉండే పక్కగోడలను మాత్రం 4 అడుగుల లోపు మాత్రమే ఉంచాలని సూచిస్తున్నారు. పాకలకు ఇరుపక్కల నీడనిచ్చే చెట్లను పంచుకోవాలని, వాటిలోకూడా పశుగ్రాసపు చెట్లను పెంచుకున్నట్లు అయితే నీడతో పాటు పశుగ్రాసంగా కూడా ఉపయోగపడతాయని సూచిస్తున్నారు. పశువుల పాటలలో ఎక్కువ ఉషో?గ్రత ఉంటే తట్టుకొలేవు కాబట్టి శీతల స్థితి ఉండేటట్లు తగు జాగ్రత్తలుచేసుకోవాలంటున్నారు. ఉష్ణోగ్రతను తగ్గించడానికి పాకలకు ఇరువైపులా గోనే సంచులను కట్టి రెండు మూడు సార్లు నీటితో తడపడం వలన ఉపయోగంగా ఉంటుందని పేర్కొంటున్నారు. గాలి పంకాలను కాని, కూలర్లను అమర్చడం ద్వారా ఎండ తీవ్రతను తగ్గించవచ్చునని, నీటి కవర్స్, ప్రింక్లర్స్ ఏర్పాటు చేసి నీటి తుంపర్లను పడేటట్లు చేయడం మంచిదని పేర్కొంటున్నారు. పాకల పై కప్పు భాగాన్ని తాటి ఆకులతో గాని గడ్డితో కప్పినట్లు అయితే ఉష్ణోగ్రత తగ్గుతుందని తెలుపుతున్నారు. నీటి కుంటలలో, పారే నీటిలో పశువులను ఈత కొట్టించడం మంచిదని తెలుపుతున్నారు. చికిత్స వడదెబ్బకు గురి అయిన పశువులను గుర్తించి వెంటనే చికిత్స చేయించాలని పేర్కొంటున్నారు. చల్లటి ప్రదేశంలో ఉంచి తేలికగా జీర్ణమయ్యే జావా, గంజిలో ఉప్పును తగిన మోతాదులో కలిపి ఆహారంగా ఇవ్వాలంటున్నారు. వైద్యుల సమక్షంలో డెక్రోన్ సెలైన్ ద్రావణాన్ని రక్తనాలములోకి, విటమిన్ ఎ, డి ఇంజక్షన్లను, విటమిన్ సి, బి కాంప్లెక్స్ ఇంజక్షన్లను ఏక్కించాలని సూచిస్తున్నారు. రోజుకు 40 లీటర్ల నీటిని తాగించాలని ఫైటో కూల్ ద్రావణాన్ని రోజుకు పది మిల్లీల చొప్పున త్రాగించాలని సూచిస్తున్నారు.

అరటి రైతులను ఆదుకుంది సిఎం జగనే : వైఎస్.అభిషేక్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

అరటి రైతులను అన్ని విధాల ఆదుకున్నది ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అని వైసిపి నాయకులు వై.ఎస్.మనోహర్‌రెడ్డి, వైఎస్. అభిషేక్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక విజయ గార్డెన్‌లో అరటి వ్యాపా రులు రాధాకృష్ణ, మహేశ్వర్‌రెడ్డి, రామ చంద్రరావు, రాజగోపాల్‌రెడ్డిలతోపాటు వంద మంది, సుమారు 2000 మంది అరటి కార్మికులతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా పులి వెందుల వైసిపి ఇన్‌ఛార్జి వై.ఎస్.మనోహర్ రెడ్డి, లింగాల మండల వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ వై.ఎస్.అభిషేక్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో అరటి రైతులకు చేదోడు వాదోడుగా నిలిచి ప్రభుత్వమే అరటికాయలను కొనుగోలు చేసిందన్నారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా అరటి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో పులివెందుల పట్టణ శివారులోని బ్రాహ్మణపల్లి సమీపంలో అరటి రైతుల కోసం కోల్డ్ స్టోరోజీని నిర్మించారని చెప్పారు. పులివెందులలో అరటి పరిశోధన కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారన్నారు. అరటి కార్మికుల కోసం బీమా సౌకర్యాన్ని కల్పించే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారన్నారు. అరటి కార్మికులు ప్రమాద వశాత్తు ఏదైనా జరిగితే వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్దేశంతో బీమా సౌకర్యాన్ని కల్పిస్తారని చెప్పారు. ఈ విషయాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపస్తురని కూడా తెలుస్తుందని అన్నారు. అనంతరం అరటి వ్యాపారులు, కార్మికులు ఏకగ్రీవంగా వచ్చే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి అభ్యర్థులైన జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డిలకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ చైర్మన్ చిన్నప్ప, వేముల జడ్పిటి సభ్యుడు భయపు రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అభిషేక్‌రెడ్డి

ప్రయోగాలను పరిశీలిస్తున్న మండల విద్యాశాఖ అధికారులు

'ఫ్యూచర్ మైండ్స్'లో రోబోటిక్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలలో కరస్పాండెంట్ నందకిషోర్ ఆధ్వర్యంలో మంగళవారం రోబోటిక్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ అధికారులు రఘునాథరాజు, సుబ్బరాయుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేణుగోపాల్ నాయుడు, హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పి.వెంకటరమణ, ప్రయివేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వ ర్‌రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన రోబోటిక్స్ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు తరాలలో రోబోలు ద్వారానే ప్రపంచం ముందుకు వెళుతుందని, ఈ విషయాన్ని గుర్తించి విద్యార్థులచే ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం జిల్లాలోనే ప్రప్రథమమని తెలిపారు. కార్యక్రమంలో రోబో కిడ్జ్ కంపెనీ ప్రతినిధులు యశోద, ఫ్యాకల్టీ అర్చన, మానవత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అబ్దుల్లా, అత్తిరాలగిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు లింగారెడ్డి, కార్యదర్శి ప్రభాకర్, ప్రయివేట్ స్కూల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు.

వేసవి సెలవులను పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : పట్టణంలోని అన్ని ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు వేసవి సెలవులను పకడ్బందీగా నిర్వహించేలాగా చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళ వారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర మాట్లాడుతూ మండుతున్న ఉష్ణోగ్రతలు దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా వేసవి సెలవులలో ప్రత్యేక తరగతులు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎవరైనా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే ఆయా పాఠశాలల వద్ద ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్, హరి, సి.నితిన్, నాయకులు లక్ష్మీప్రసాద్, ప్రసాద్, యజ్ఞేశ్, ప్రేమేష్, మహేంద్ర పాల్గొన్నారు.

ఆర్డర్ 21, రూల్ 22 సి.పి.సి. నోటీసు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఇ.పి. 3/2023

ఇన్

ఓ.ఎస్. 102/2008

వెలిదండ్ల పాండురంగారెడ్డి ..... డిక్రీ హోల్డర్

ఎదిరి

పోలెపల్లి వెంకటరామయ్య .... జడ్జిమెంట్ డెటార్టు,

జెడిఆర్:

పోలెపల్లి వెంకటరామయ్య
తండ్రి: రామయ్య, వయసు: 64 సం॥,
హిందూ, వ్యాపారం, బ్రాహ్మణపల్లె గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుతం డోర్ నెం: 11-60, కేరాఫ్: నాగరాజు,
మహాలక్ష్మమ్మ గుడి దగ్గర, బద్వేలు టౌన్ అండ్
మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా.

ఈ నెంబరు అమలు అర్జీలో ఇ.పి. షెడ్యూలు ఆస్థిని వేలం వేయించి డిక్రీ బాకీని వసూలు చేసుకొను నిమిత్తం నీ పైన డి.హెచ్.ఆర్. అమలు అర్జీని దాఖలు చేసుకొనియున్నాడు. సదరు అమలు అర్జీలో ఆర్డర్21, రూల్ 22 సి.పి.సి. నోటీసు నిమిత్తం 29-04-2024వ తేదీకి వాయిదా ఉన్నది. సదరు అమలు అర్జీలో నీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 29-04-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపు కొనవలెను. లేనియెడల నీ పరోక్షమందు అమలు అర్జీని విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //

ఐ.నాగేశ్వరరావు
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్
మార్కాపురం.

IN THE COURT OF THE V ADDL. DIST JUDGE, ALLAGADDA.

CMA. No. 08/2022

Muraboina Chinna Narasimhudu
... Claimant

- Versus -

1) Mekala Sreenivasulu @ Sree Ramulu
... Respondent/D.Hr
2) Muraboina Rama Lakshamma
... Respondent/J.Dr

NOTICE TO 1st RESPONDENT

Mekala srinivasulu @ Sree Ramulu, S/o Lingamaiah, aged about 57 Years, Hindu, Business, R/o Thippareddypalle-village, chapadu-mandal, kadapa-district.

The Appellant filed in the above CMA. NO. 8/2022 on the file of V Additional District Court at Allagadda for stay against you and another and inspite of number of notices sent to You, You intentionally is avoiding to receive the court notices and so finally the Honourable Court ordered for paper publication. The above matter is posted to 01.05.2024.So, if You got any objections, You personally appear or through Your Advocate on 01–05–2024 at 10-30 a.m. failing Which the above matter Will be decided in Your absence on that day.

G. VIKRAM SIMHA
ADVOCATE
ALLAGADDA

మహారాజశ్రీ జమ్మలమడుగు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

O.S.No. 103/2023

జక్కల గురుస్వామి తండ్రి, నాగయ్య, వయసు 64 సం॥లు, వ్యాపారం, డోర్ నెంబర్ 3/34, బెల్లాల వీధి, జమ్మలమడుగు టౌన్ మరియు మండలం, వైయస్సార్ కడప జిల్లా.
...వాది

వర్సెస్

1. దుస్సా వీరబ్రహ్మయ్య, తండ్రి చిన్న వీరయ్య, వయసు సుమారు 45 సంవత్సరాలు, మాజీ మిలిటరీ మ్యాన్, కెనరా బ్యాంకులో సెక్యూరిటీ గార్డు, జమ్మలమడుగు టౌన్ మరియు మండలం.
2. దుస్సా సౌభాగ్య లక్ష్మి, భర్త వీర బ్రహ్మయ్య, వయసు సుమారు 42 సంవత్సరాలు. పై ఇద్దరి నివాసం డోర్ నెంబర్ 26/1/394, సొసైటీ కాలనీ, కన్నెలూరు గ్రామం, జమ్మలమడుగు మండలం వైయస్సార్ కడప జిల్లా.
...ప్రతివాదులు.

దావా సమను

ప్రోనోటు బాకీకి సంబంధించి డిక్రీ కోరుతూ వాది, ప్రతివాదులైన మీ పైన దాఖలు చేసిన దావా మీ హాజరు కొరకు 07.05. 2024 వ తేదీకి వాయిదా ఉన్నవి. కావున ఇందుకు మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల ఆరోజు ఉదయం 10:30 నిమిషాలకు రాజశ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకోనేది. లేనంతట విషయం మీ పరోక్షంలో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా: 07.05.2024

ఎం.ఎస్. చంద్రశేఖర్ రెడ్డి,
వాదుల తరపు అడ్వకేట్, జమ్మలమడుగు.

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 1094/2023

కె.నాగిరెడ్డి, తండ్రి నాగిరెడ్డి సాకిన్, ఇంటి నెం.18/72, పత్రా మునుస్వామివీధి, కొత్తపేట, పలమనేరు గ్రామం, చిత్తూరు జిల్లా.
...వాది

Vs

శ్రీమతి హెచ్.అనసూయదేవి, భర్త హెచ్.శివశంకర్‌రెడ్డి, సాకిన్ శ్రీక్రిష్ణదేవరాయకాలనీ, చిన్నచౌకు, కడప సిటి.
...ప్రతివాది

పై నెంబరులో వాది ప్రతివాది అయిన మీ పై దావా మొత్తం రూ.8,50,000/-లు వసూలు కోరి పై దావా దాఖలు చేసియున్నారు. మీకు ఏమైనా ఆక్షేపణలున్న ఎడల 25.4.2024వ తేదీ పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10.30 ని॥ హాజరై తెలుపుకొనవలెను. లేని ఎడల ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

ఎం.వి.బాలిరెడ్డి, బి.ఎ.,బి.యల్.,
అడ్వకేటు, కడప.
సెల్: 9440118269.

మహారాజశ్రీ కడప 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

O.S.No. 645/2021

ఎ.సుబ్బన్న, తండ్రి సుబ్బన్న, సాకిన్, డోర్‌నెం.53-19-8-1-4, రవీంద్రనగర్, కడప.
...వాది

Vs

ఎర్రబోలు రామయ్య, తండ్రి గంగులయ్య, రిటైర్డ్ ఆర్అండ్‌బి ఎన్‌హెచ్, అక్కాయపల్లె, కడప సాకిన్ ఇక్బాల్ రైస్‌మిల్ ఎదురుగా, ఐటిఐ దగ్గర, కడప సిటి.
...ప్రతివాది

పై నెంబరులోని వాది దావా మొత్తం వసూలు కోరి పై దావా దాఖలు చేసినారు. మరియు I.A.No.880/2021 కూడా దాఖలు చేస్తూ మీ యొక్క పొదుపు ఖాతాను జప్తీ చేయకోరుచూ పై పిటిషన్ దాఖలు చేసియున్నారు. మీకు ఏమైనా ఆక్షేపణలున్న ఎడల 25.4.2024వ తేదీన ఉ॥గం 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనిఎడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

ఎం.వి.బాలిరెడ్డి,
వాది తరపున న్యాయవాది,
కడప.

IN THE COURT OF THE HON'BLE IIIrd ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT, KADAPA

O.S.No. 1162/2023

Shaik Basha. **...Plaintiff**

Vs

Shaik Haseena, W/o Late Ghouse Mohiddin, R/o: 77/104-15, Lohiya Nagar, Kadapa City.
...Defendant

నోటీసు

పై నెంబరులో వాది, ప్రతివాది పైన బాకీ నిమిత్తమై దావా దాఖలు చేసియున్నారు. ప్రతివాది నోటీసుకు గాను 25-04-2024 తేదీన వాయిదా వున్నది. ప్రతివాదికి ఆక్షేపనలు వున్న ఎడల పై కోర్టులో ఉదయం గం.10.30లకు వాయిదాకు హాజరయి తెలుపుకొనవచ్చును. లేనంతట పరోక్షములో ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

కడప
23.04.2024.

P. AKBAR ALI KHAN, B.A.,B.L.,
Advocate,
KADAPA.

మహారాజ రాజశ్రీ గౌ॥ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

I.P.No. 2/21

Thatigotla Mohan Raju, S/o Guru Swamy Raju, Vinayaka Nagar, Kodur.
...Petitioner/Insolvant

Vs

Chennuru Venkatesu, S/o C.Gangaiah, Near RTC Bustand, YSR Kadapa Town & Mandal.
...Respondent No.3

NOTICE TO RESPONDENT NO.3

పై తెలిపిన Insolvant/Petitioner, Respondent No:3 అయిన నీపై తనను Insolvant గా తీర్మానించమని కోరుచు పై కోర్టులో I.P. దాఖలు చేసి ఉన్నారు. ఈ విషయమై నీకు ఎలాంటి ఆక్షేపనలు ఉన్న ఎడల 30.4.2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా కాని పై కోర్టు నందు హాజరు అయి మనవి చేసుకోవాలని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

//By Order of the Court//

P. NAGARJUNUDU
Advocate
Petitioner తరపు న్యాయవాది,
రైల్వేకోడూరు.

లాబ్‌ను ప్రారంభిస్తున్న కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి

కెఎస్ఆర్ఎంలో రోబోటిక్ ల్యాబ్ సదుపాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో రోబోటిక్ త్రీ–డీ ప్రింటింగ్ ల్యాబ్‌ను ఇండియాలో దిగ్గజ సంస్థ వయోలా సైంటిఫిక్ నీడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ వారు, ప్రముఖ బహుళ జాతీయ సంస్థ జి.ఎన్.డి సొల్యూషన్ (బెంగళూరు) వారి భాగస్వామ్యంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) మాట్లాడుతూ భారతదేశంలో వివిధ పరిశ్రమలలో విస్తృత శ్రేణిలో ప్రాచుర్యం సంతరించుకుందని తెలిపారు. ఈ రోబోటిక్ త్రీ–డీ ప్రింటింగ్, పరిశోధన, నిర్మాణ రంగం, వాహనాల యంత్రాల తయారీ, ఏరోస్పేస్ ఆటోమోటివ్ వాహన భాగాలు, నమూనాలు, వాహనాలను సృష్టించడం కోసం ఆటోమేటివ్ పరిశ్రమలో పెద్ద స్థాయిలో ప్రయోజనం పొందవచ్చుని పేర్కొన్నారు. మెరైన్, ఆర్కిటెక్చర్, కళాకారులు శిల్పులు, శిల్పాలను రూపొందించడానికి, వైద్యరంగంలో వైద్య పరికరాలను ఉత్పత్తి చేయుటలో విప్లవాత్మక మార్పు కలుగజేస్తుందని తెలిపారు. దీని ద్వారా తక్కువ సమయంలో వేగవంతమైన ఉత్పత్తి, వినూత్న డిజైన్ సౌలభ్యాన్ని భర్తీ చేయడంలో సహాయపడుతుందని చెప్పారు, విద్యార్థులు, అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక సదుపాయం కల్పించామన్నారు. కళాశాలలో రోబోటిక్ త్రీ–డీ సదుపాయం ఏర్పాటుపై కళాశాల కరస్పాండెంట్, ట్రెజరర్ కందుల రాజేశ్వ రమ్మ, వైస్ ఛైర్మన్ కందుల మదన్ మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

టిడిపిలో చేరిన న్యాయవాది అజ్మతుల్లా

ప్రజాశక్తి–రాయచోటి : రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి వతన్ నిసార్, ప్రముఖ డాక్టర్ విద్యాధర్ ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మల్టిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సతీమని మండిపల్లి హరిత సమక్షంలో వైసిపి నేత ప్రముఖ న్యాయవాది వి.అజ్మతుల్లా మంగళవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా అజ్మతుల్లా మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు నన్ను ఆనాడే ఆకర్షించాయని, టిడిపి అందించిన సుపరిపాలన ఇంకా మరువలేకున్నానని పేర్కొన్నారు. టిడిపి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి విజయానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దర్బార్ బాషా, రవీంద్ర నాయుడు, మాజీ కౌన్సిలర్ బొగ్గులు బాష, వీరభద్ర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ ఎద్దుల లక్ష్మి ప్రసాద్, తరుగు నాగరాజ, ఎస్.పాలకొండ రాయుడు, నూనె లక్ష్మీనారాయణ, మాసాపేట శేఖర్, శీను, గొల్లపల్లి రవి, అల్లా బకష్, ఇబ్రహీం, షబ్బీర్, ట్రాక్టర్ పీరు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అజ్మతుల్లాకు కండువా వేస్తున్న హరిత

పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

-సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి–పులివెందుల టౌన్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 25వ తేదీన పులివెందుల అసెంబ్లీకి నామినేషన్ వేయనున్నారని ఇందుకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఎస్‌పి సిద్ధార్ధ కౌశల్ సంబంధిత అధికారం ఆదేశించారు. మంగళవారం భాకరాపురంలో ఉన్న హెలిప్యాడ్, సిఎస్ఐ చర్చిలో నిర్వహించే బహిరంగ సభ ప్రాంతాలను అక్కడి నుంచి నామినేషన్ వేసే ఆర్‌డిఒ కార్యాలయం తదితర ప్రాంతాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించే ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఆర్ఒ వెంకటేశ్వర్లుతో పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో పోలీసులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయ్‌రామరాజు, ఎస్‌పి కౌశల్

బిజెపి దాడిని ప్రతిఘటించాలి : సిపిఎం

ఎన్నికల ప్రణాళిక కరదీపికలు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశ పౌరుల సమానత్వం వ్యక్తిత్వ విశ్వాసాలపై బిజెపి దాడిని ప్రతిఘటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో 18వ సార్వత్రిక ఎన్నికలపై 'ఎన్నికల ప్రణాళిక కరదీపిక'ను విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పౌరుల సమానత్వం, వ్యక్తిగత విశ్వాసాలపై, కేంద్రంలో అపద్దరమ్మ ప్రధానిగా ఉన్న బిజెపి నరేంద్ర మోడీ దాడి చేస్తున్నారని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అడ్డదారిలో ఓట్ల కోసం, మెజార్టీ మతస్తులను రెచ్చగొట్టడం, భయాందోళనకుగురి చేయటం ద్వారా, ఎన్నికల లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ వ్యతిరేక, చట్ట విరుద్ధ మోడీ ప్రసంగాలపై సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్లు 'సుమోటో'గా తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేసి విచారించాలని కోరారు. జాతీయ సమైక్యత, సమగ్రతలకు ముప్పు తెచ్చే ప్రసంగాలపై, జాతీయ ఎన్నికల కమిషన్ కొరడా ఝుళిపించాలని కోరారు. పదేళ్లుగా బిజెపి కేంద్ర ప్రభుత్వం జాతీయ సంస్థలన్నిటిని కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేస్తూ వచ్చారని గుర్తు చేశారు. కార్పొరేట్ల నుంచి క్విట్ ప్రోకో విధానం ద్వారా రూ.32 వేల కోట్ల బిజెపి ఎన్నికల బాండ్లు సేకరించిందని, బిజెపి బహిరంగ అవినీతి చట్టబద్ధం చేసే ప్రయత్నాన్ని సుప్రీం కోర్టు ఆక్షేపిస్తూ అక్షింతలు వేసిన, లెక్కచేయకుండా బిజెపి ఎన్నికల మేనిఫెస్టోలో, ఎన్నికల బాండ్స్ పై చట్టం చేస్తామని నిస్సిగ్గుగా ప్రకటించింది అన్నారు. ధరలు అదుపు చేయకుండా, బ్లాక్ మార్కెట్ను నివారించకుండా, ప్రజలపై మోయలేని పన్నుల భారాలు వేస్తున్నారని విమర్శించారు. దేశ పౌరుల స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను, హరిస్తున్న బిజెపి విధానాలపై ప్రజలు ప్రతిఘటన ఉద్యమాలలో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపిని, టిడిపి, జనసేన కూటమిని, రాష్ట్రాన్ని మద్యం ఆంధ్రగా మార్చి, హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న, నిరంకుశ వైసిపిని18వ సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 25న కడప ప్రెస్ క్లబ్‌లో 'ఓటర్ల ప్రజా చైతన్యం'పై సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. సదస్సుకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.ఃగఫూర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసి రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కడప జిల్లాలోని పార్లమెంటుకు, అసెంబ్లీ సెగ్మెంట్లకు పోటీ చేస్తున్న 'ఇండియా కూటమి'లోని కాంగ్రెస్, సిపిఐ, అభ్యర్థులు కూడా హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి సిపిఎం నాయకత్వం హాజరవుతారని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్, ఎ.రామ్మోహన్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాసు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, సిపిఎం నగర కమిటీ సభ్యులు ఎస్.రాజేంద్ర పాల్గొన్నారు.

మాజీ సైనికుల సమస్యలు పరిష్కరిస్తాం : మాజీ ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి అధికారంలోకి వచ్చిన మూడునెలల్లోగా వేంపల్లెలోని మాజీ సైనికులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని పులివెందుల టిడిపి అభ్యర్థి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక గాండ్ల వీధిలో మాజీ సైనికులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని, దేశ ప్రజలను కాపాడే వ్యక్తులు మాజీ సైనికులని అలాంటి మాజీ సైనికుల సమస్యలను పులివెందుల నియోజకవర్గంలోనే వైసిపి ప్రభుత్వం పట్టించుకొకపోవడం దారుణమని అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో ఉన్న మాజీ సైనికులకు భూములను లాక్కొన్ని జగనన్న లేఆవుట్‌లు వేశారని చెప్పారు. భూములు లాక్కోవవడంతో పాటు వారికి ఇంటి స్థలాన్ని కూడా ఇవ్వలేదని తెలిపారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తానే ఇంటి స్థలాలు మంజూరు చేయడంతో పాటు అర్హత మేరకు భూములు కూడా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పులివెందుల నియోజకవర్గంలో టిడిపి రోజు రోజుకు పుంజు కొంటోందని చెప్పారు. మాజీ సైనికులు పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పార్టీలో చేరిన బాలం వెంకట సుబ్బయ్య, ఎలుగొటి అనిల్ కుమార్, వై. సుమంత్, వై. వెంకట సుబ్బయ్య. పి. వెంకట సుబ్బయ్య, చాన్ బాష, ఎం. పుండరీ కాక్షయ్య, శివయ్య , సాయి శంకర్, వెంకట సుబ్బయ్య, మస్తాన్, శ్రీనువాసులు రెడ్డి, గఫూర్, సురేష్, అంకాలయ్య, వై. కాంతు, వై. మురళి, గంగాధర్ రెడ్డిలకు టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, జయరామిరెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, డివి సుబ్బారెడ్డి వేమిరెడ్డి కృష్ణారెడ్డిలతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులతో మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి

శ్రద్ధాంజలి

ప్రేమ,ఆప్యాయత, అనురాగాలను
మాకు పంచి, భౌతికంగా మా ముందు
లేకున్నా మీ జ్ఞాపకాలు ఎల్లప్పుడూ
మా మనస్సులో మెదులుతూనే ఉంటాయి...
మీ పవిత్ర ఆత్మకు శాంతి
కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో...

కీ॥శే॥ ఆర్లసుబ్బరాయుడు గారు
(A.S.రాయుడు)
లక్కిరెడ్డిపల్లి. మరణం : 22.04.2024

కుటుంబ సభ్యులు

మదరసాలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి–రాయచోటి

దారుల్ ఉలూమ్ ఇమాదియ మదరసాలో నూరాని–ఖాయిద, నాజిర ఖురాన్, హిఫ్జ్, ఫార్సి, దర్సె నిజామి, మౌల్వి కోర్సు తరగతులలో చేరే విద్యార్థులకు ఈ నెల 23న అడ్మిషన్లు ప్రారంభమైనట్లు మదరసా ప్రిన్సిపల్ ముఫ్తి సయ్యద్ మాసూమ్ సాఖిబ్ సాహెబ్ తెలిపారు. మంగళవారం స్థానిక మదరసా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దారుల్ ఉలూమ్ ఇమ్దియ మద్రసలో చేరిన విద్యార్థులందరికి ఉచిత భోజనవసతి,వైద్య సదుపాయం, హాస్టల్ వసతి కల్పిస్తామని తెలిపారు. దీనియాత్ చదివే విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సిలబస్ ప్రకారం హైస్కూల్ వరకు ఓపన్ స్కూల్ విద్యా భోధన ఇవ్వబడునుని తెలిపారు. విద్యార్థులకు ఓపన్ స్కూల్ ద్వారా 10వ తరగతి పరీక్షలు (ఓపన్ టెన్త్) వ్రాయించబడును ని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని తమ పేర్లను వెంటనే నమోదు చేసుకోవాలని వారు కోరారు.వివరాలు కొరకు 9441432607 సంప్రదించాలని తెలిపారు. సమావేశంలో మదరసా ఉపాధ్యాయులు ఖారిషాకిరుల్లా, అసద్ హుసేన్, హిదాయతుల్లా ఖాన్, షహిన్షావలి, బేగ్ పాల్గొన్నారు.

న్యాయవాదిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ

ప్రజాశక్తి–రాయచోటి

కడప కోర్టులో బాధితుల తరపున సివిల్ కేసు దాఖలు చేసి వారికి అండగా నిలిచినందుకు ప్రతివాదుల న్యాయవాది పి.శివ సుధాకర్‌పై దాడి చేసి నందుకు నిరసనగా రాయచోటి న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించినట్లు రాయచోటి బార్ సోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.రెడ్డయ్య, సహాయ కార్యదర్శి డి.నాగముని, సీనియర్ న్యాయవాదులు రాజకుమార్ రాజు, ఆనంద్ కుమార్ మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. డి.సుహాసిని అనే మహిళ ఇంట్లోకి నీరు పోనివ్వకుండా పైపులు కోసేస్తుండగా ఆమె తరపున మార్చి 14వ తేదీన కడప కోర్టులో పి.శివ సుధాకర్ అనే న్యాయవాది సివిల్ కేసులు దాఖలు చేసి ప్రతివాదు లైన సుబ్బమ్మ, హరి, హరి, ప్రసాద్‌ల పై ఇంజక్షన్ తీసుకున్నారని తెలిపారు. అయి నప్పటికీ ప్రతివాదులు కోర్టు దిక్కారానికి పాల్పడి వాది సుహాసినిపై దౌర్జన్యం చేయడం ఆగకపోవడంతో కడప ఎస్పీకి ప్రతివాదులపై సుహాసిని ఫిర్యాదు చేసిందని పేర్కొన్నారు. దీనికంతటికి న్యాయవాది శివ సుధాకర్ కారణమని అతనిపై దాడి చేయడానికి గత నెల రోజులుగా ప్రయత్నించి ఈ నెల 19వ తేదీరన ఎర్రముక్కపల్లి క్రాస్ వద్ద న్యాయవాది జ్యూస్ తాగుతుండగా అతనిపై ప్రతివాదులు సుబ్బమ్మ, హరి, హరి ప్రసాద్, సునీత దాడి చేశారన్నారు. దాడి చేసిన వారిలో సునీత అనే ఆమెను పలుకుబడితో పోలీసులు ఆమె పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయలేదని పేర్కొన్నారు.

కర్ణాటక ఓటర్లకు వేతనంతో కూడిన సెలవు

ప్రజాశక్తి–రాయచోటి

సార్వత్రిక ఎన్నికలు–2024 నేపథ్యంలో అన్నమయ్య జిల్లాలో కార్మికులుగా పనిచేస్తున్న కర్ణాటక ఓటర్లకు ఏప్రిల్ 26, మే 7వ తారీకులలో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని అన్నమయ్య జిల్లాలోని ప్రయివేట్ సంస్థలకు, కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం–1951 సెక్షన్ 135(బి) ప్రకారం కార్మికులకు ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టుగా తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో ఏప్రిల్ 26న, మే 7న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రయివేటు సంస్థలలో పనిచేస్తున్న కర్ణాటక ఓటర్లకు ఆయా నియోజకవర్గాల వారీగా సంబంధిత తేదీలలో వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆ ఆదేశాలలో పేర్కొన్నారు.